నేటిధాత్రి TELUGU DAILY
వసంతాల అక్షరోద్యమం
Scan QR to hear and read this news in our Netidhatri
Friday 9-8-2024 Pages : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 110 Rs 6.00







# Don't Forget The Real Cadre

## Cadre Is Base For The Party

- Always they stand in support of their party
- They always ready to face problems
- In the adverse period they spent with patience
- They always ready to sacrifice for the sake of party
- Either party in power or not they remain with party
- They keep the party flag in rise
- They bear the pain and troubles
- They always ready to fight in adverse situations
- The never sleep till party comes to power
- They even ready to sell their properties for the sake of party
- When party comes to power new people come and keeping them in back
- Opportunistic people always ready to grab key positions
- It is not proper to give opportunity to such leaders
- Don't keep distance dedicated leaders.
- Don't waste time saying about future
- When in power recognise the leaders in the party
- Give them opportunity when got power
- They are the future of the party...don't neglect them
- Educated leaders are there in the party
- Number of student leaders are there in the party
- Party requires their services
- Give them a chance •Real cadre require justice
- Cheaters surround and deceive with their sweet words
- Selfish leaders always try to keep the cadre in back bench
- They play tricks to keep distance the cadre from high command
- Selfish leaders always want to grab the opportunities
- Power is their ultimate goal
- When party fell in trouble they become disappear
- Immediately they remain in search of opportunity

HYDERABAD,NETIDHATHRI :

Really speaking old generation leaders increased in Telugudesam party. With the support of previous generation new generation has been developed in the party. Even now number of families is there in the party who have been working since the formation. They now become like fort to the party. In course of time so many leaders joined and left the party to meet their selfish deeds. Still some leaders remain in the party with their dedicated services without caring of opportunities. Now party leadership needs to identify such leaders and give them opportunities as per their efficiency. Always new generation enters into the party fold taking Chandrababu Naidu as their inspiration. Some young cadre who are highly educated and working for the party even relinquishing the best opportunities they got as per their qualifications. All of them played a key role in student politics during their college and University education. Among them some have chosen some professions like business or job and leading their settled life. Only little number remains in politics with the aim to serve the society. They always respond and fight against the social problems. They continue to fight against the social evils and always think about the social awareness. They struggle for the social development. Since their education period such people will turn towards politics and took the social responsibilities. In this regard they choose politics as their platform to continue their journey, at the same time they choose one leader whose aspirations are nearer to their will as role model. Animini Ravinaidu is one among such leaders who belongs to temple city Tirupathi. Since his education he choosen Chandrababu as his role model leader and continued his student politics. Chandrababu Naidu is not such leader who simply sits in A.C. rooms and prepares the policies. He always be with people, whether his party is in power or not. Babu is relentless hard worker, who always struggle for the welfare of the Telugu people. We can't compare any other leader with Chandrababu. In general, other leaders when got power continues their politics and in the case of defeat they remain aloof and won't show any interest to meet any others. Irrespective of defeat or win Chandrababu continue to be with people. This nature of Chandrababu inspired number of young generation leaders to make him as their role model leader. Among such young leaders Animini Ravi Raidu is in forefront. Since his joining the party has been continuing to work hard for the party. Cadre remain the strong base for the party. This is the fact to be remembered by every party leadership. Those parties neglected such valuable cadre disappeared in the pages of history. In previous times when party faced defeate Chandrababu accepted this fact. In 2004 when he was in power, due to busy in work there occurred some gap in between the government and people. Ultimate result is loss of power. He also accepted the fact for the defeat in 2019 elections as the prolonged time allocated for Amaravathi which caused some gap with party cadre. Realising this fact in this five year period he continue to be with people and tried to understand their problems and assured them to solve if voted to power. At the same time he also maintained his close contact with the party cadre. Like that realising the faults those previously made Chandrababu continued his strategy. This attitude gave fruitful result in 2024 elections. This victory for TDP created history and gave extraordinary majority for the party in the Assembly. Since the tenure of NTR this victory considered as greatest one. Since five years TDP leaders and cadre had faced lot of problems in the hands of YSRCP leaders. Y.S. Jagan government had put Chandrababu behind the bars. With forty years experience in politics and who attained the name as good administrator and statesman Chandrababu faced such problems. Then we can easily expect the problems faced by the party cadre. When YSR took up Padayatra, Chandrababu was in power. He took all precautionary steps for the protection of YSR during his Padayatra. Chandrababu never created any obstructions to YSR. Likewise when Y.S. Jagan took padayatra also Chandrababu did not create any problems. Against to this attitude YS Jagan created every obstacle to the Padayatra that had taken up by Lokesh. YSRCP leaders created lot of problems and tried to prevent Lokesh from moving forward. At that time Animini Ravinaidu in Tirupati formed volunteers with hundred youth monitored the Padayatra. Lokesh padayatra receiving lot of public has made the YSRCP leaders to fell in greed and tried their level best to foil Lokesh attempt. Ravinaidu like leaders are in more number in the party. Now party leadership has to recognise such leaders and provide them appropriate space in the party fold. Such leaders only stand in support of party in all occasions and remain like fort. Those who fought for the sake of the party even bearing the relentless problems faced during adverse period shall be recognised. They went to every house hold and made campaign for the party and struggled a lot to bring past glory to the party. They also outreach the assurances made by Chandra babu to the people and created confidence among them to vote in favour of party. Five years they had bear the burden of plight caused by YSRCP leaders. They prepared to face the miseries but never put their step back and continue to raise the party flag in every village. Some among them experienced the jail life and some other lost their properties. Party leadership should not forget their services. Those leaders never appear when party was in downfall now all of a sudden has made their entry when the party came into power. They create a climate that they are the whole and sole of the party by pushing back the real hard workers who struggled for the raise of the party while it was in opposition. Party high command should keep all such opportunistic leaders in distance and identify the real leaders who fought for the party at troubled time and provide them opportunities in the party. Don't neglect such leaders who will create best future for the party. Opportunistic leaders always want to create mesmerising climate to show their artificial ability. Such selfish leaders to reach their goal always try to stand like a wall between party leadership and real cadre. Party leadership should very much careful towards such hypocrite leaders is the desire of Telugu Tammullu.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
09-08-2024 శుక్రవారం

## పాగాల తిరుపతి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**జైపూర్, నేటిధాత్రి :**
జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన పాగాల తిరుపతి అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గురువారం రోజున వారి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం ఇచ్చారు. చిన్న వయసులో మరణించడంతో వారి కుటుంబం జీర్ణించుకోలేకపోతున్నారు. వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బ్లీచింగ్ పౌడర్, బల్బ్‌లు, హెూల్డర్స్ వితరణ

### కార్యదర్శుల కు సన్మానం కార్యక్రమం...





**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
ఓదెల మండలం బాయమ్మపల్లె గ్రామ పంచాయితీకి యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ బ్లీచింగ్ పౌడర్,బల్బులు,హెూల్డర్ లు అందజేశారు. ఈ సందర్భంగా రాజుయాదవ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు కొందరు విడిదిపాలు వెలగడం లేదని చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని మరియు బావులలో బ్లీచింగ్ పౌడర్ చేయడం లేదని తన దృష్టికి తీసుకు రాగ స్పందించి వెంటనే 2 బ్లీచింగ్ పౌడర్ బాగ్స్ మరియు 50 బల్బులు మరియు 20 ఓల్డర్స్ గ్రామ పంచాయతి కార్యదర్శి శ్రీను యాదవ్ కు సుమారు పది వేల రూపాయల విలువ గల సామాగ్రిని అందజేయడం జరిగినది ఈ మరియు ప్రజలందరూ ఈ సీజన్ లో కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ఇంటిని ఇంటి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యంగా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనుయాదవ్ మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీకి సామాగ్రి అందించినందుకు కావటి రాజుయాదవ్ కు మా గ్రామ ప్రజల తరుపున మరియు గ్రామపంచాయతీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. అదే విధంగా యాదవ సంగం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ ఆధ్వర్యంలో గతంలో బయమ్మపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి బదిలీపై వెళ్లిన బానుప్రసాద్‌కు వీడ్కోలు పలుకుతూ మరియు నూతనంగా బయమ్మపల్లి కి కార్యదర్శిగా వచ్చిన శ్రీనుయాదవ్ ను అదేవిదంగా నూతనంగా ఇందుర్తి కార్యదర్శిగా వచ్చిన వేణుకి స్వాగతం పలుకుతూ సన్మాన కార్యక్రమం రాజుయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో యాదవ సంగమ్ మండల అధ్యక్షులు కావటి రాజుయాదవ్ మాజీ సర్పంచ్ లు తెలుసురి కొమురయ్య యాదవ్,పడాల రాజు, పంచాయతీ కార్యదర్శులు బానుప్రసాద్, శ్రీనుయాదవ్, వేణు, కారోబార్ బకరాపు కుమారస్వామి యాదవ్ మరియు సుబ్సెంటర్ మెడికల్ ఆఫీసర్ సృజనా ఏ ఎన్ ఎం మాధవి మరియు నాయకులు ఆలేటి శ్రీనివాసరెడ్డి గాలి రాజుయాదవ్ ఆలేటి సంపత్ రెడ్డి మద్దూరి లింగయ్య యాదవ్ గాలి చేరలు యాదవ్ గిరాం చందర్రావు మద్దూరి కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్సుల కష్టాలు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం నుండి వెళ్లే విద్యార్థులకు చాలా ఇబ్బందులు గురవుతున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మెమొంటో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం నుండి చాలామంది విద్యార్థులు సిరిసిల్లకు చదువుకోవడానికి వెళుతున్నారని ఉదయం 8 9 గంటల నుండి బయలుదేరుతున్నారని వారికి తంగళ్ళపల్లి బస్టాండ్లో బస్సుల గురించి ఎదురు చూడడం జరుగుతుందని ఒకవేళ వచ్చిన బస్సులు ఫుట్ బోర్డు మీద ప్రయాణం చేస్తూ ప్రయాణికులు కనిపిస్తున్నారని అలాగే అధిక మంది ప్రయాణికులుఉండటం మూలంగా చాలా సందర్భాల్లో బస్సులు ఆపడం లేదని దయచేసి వెంటనే రాజన్న సిరిసిల్ల జిల్లా డిఎంకి విన్నవించడం .ఏమిటంటే జిల్లెల్లనుండి. సిరిసిల్ల వరకు విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఉదయం విద్యార్థులు స్కూలు సమయంలో అధిక బస్సులు కేటాయించాలని విన్నవించడం జరుగుతుంది దయచేసి విద్యార్థులు చదువుకునే విధంగా ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకోవాలని కోరడమైనది చాలామంది విద్యార్థులు సరైన టైముకు రాక పోగా వారు సరైన టైంలో పాఠశాలకు వెళ్లలేకపోతున్నారని దీనిపై అధికారులు స్పందించాలని కోరుచున్నాము.

## బురదమయంగా మారిన ఎమ్మార్వో కార్యాలయం

### పట్టించుకోని అధికారులు



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో గణపురం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఇటీవల కురిసిన వర్షాలకు బురద మయంగా మారి తాసిల్దార్ కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే రైతులకు తాసిల్దార్ కార్యాలయం లో పనిచేస్తున్న సిబ్బంది ఈ బురద వలన ఎంతో ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని తాత్కాలికంగా మరమ్మత్తులు చేయగలరని ప్రజలు కోరుకుంటున్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కౌన్సిల్ సభ్యుడిగా కత్తుల భాస్కర్ రెడ్డి



**చేర్యాల, నేటిధాత్రి :**
ఈనెల 6,7 తేదీలలో హైదరాబాదులోని హిమాయత్ నగరంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కత్తుల భాస్కర్ రెడ్డిని ఏకీ గ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేకంగా కత్తుల భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రాష్ట్ర రైతు సంఘం బాధ్యతలను అప్పగించినందు కు మరింత ముందుకు సంఘాన్ని తీసుకెళ్తారని అన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## పరిశుభ్రతపై అవగాహన సదస్సు



**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కాచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల అన్ని పాఠశాలలలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు పంచాయితీ సెక్రటరీ మల్లేష్ అవగాహన కల్పించారు. అదేవిధంగా ద్వాక్రా మహిళలు, అంగన్ వాడి టీచర్లు, ఆశ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బందికి పరిశుభ్రత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పాదయాత్ర చేశారు. ఇంటింటికీ తిరుగుతూ జ్వరం సర్వే నిర్వహిస్తూ, వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకుంటూ తగు రీతిన మెడికల్ కిట్స్ అందించారు. పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో నీరు నిల్వ ప్రదేశాలలో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమం లో ఆశవర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నమాట అంటే ఉలుకిపాటు ఎందుకు..?

### -సర్పంచ్‌ల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
కాంగ్రెస్ హయాంలో గ్రామ పంచాయతీలు పూర్తిగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ సైతం కష్టంగా మారిందని చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడుతున్నదని, సర్పంచులు అబద్ధం చెపుతున్నారని మంత్రులు అంటున్నారని సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లిమండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి అన్నారు.

**-ఏది అబద్ధం..?**

ప్రభుత్వం 9వ నెలలోకి అడుగుపెడుతున్నపటికీ గ్రామ పంచాయతీలకు 9 పైసలు కూడా చెల్లించలేదు అనేది అబద్ధమా? కేంద్రం నుండి ఉపాధి హామీ, హెల్త్ మిషన్ వంటి పథకాల కింద వచ్చిన 2100 కోట్ల నిధులను గ్రామాలకు ఇవ్వకుండా దారి మళ్ళించింది అబద్దమా?, 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన 500 కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా ఆపింది అబద్దమా?, మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల కోసం ఛలో సచివాలయం పిలుపు నిస్తే వారిని పోలీస్ స్టేషన్ల లో నిర్బంధించింది అబద్దమా?, గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం అటకెక్కడం అబద్ధమా?, గ్రామాల్లో పారిశుద్ధ్య లోపంతో డెంగీ, మలేరియా వంటి సీజనల్ రోగాలు ప్రబలడం అబద్ధమా?, రెండు నెలలుగా పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించకపోవడం అబద్ధమా?, 8 నెలలుగా జడ్పిటిసిలు, ఎంపిటిసిలకు గౌరవ వేతనం ఇవ్వకపోవడం అబద్ధమా?, అని చదువు అన్నారండి ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలకు నెల నెల 275 కోట్లు, సంవత్సరానికి 3,300 కోట్ల నిధుల విడుదల చేసింది నిజం కాదా? అని అన్నారు. ఈ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా, సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సరికాదన్నారు. ఈ ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నది పచ్చి నిజమని, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని చదువు అన్నారెడ్డి కోరారు.

## అంతరించిపోతున్న అడువులను కాపాడుదాం



### ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వజాహత్

**కొత్తగూడ, నేటిధాత్రి :**
స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు కొత్తగూడ స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.. అనంతరం పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సంధర్భంగా ఎఫ్ఆర్ఓ వాజహాత్ మాట్లాడుతూ అడవుల ను పెంచడం,మరియు జీవవైవిధ్య యొక్క ప్రాముఖ్యత గూర్చి విద్యార్థులకు తెలియ జేయడం జరిగింది.. మరియు భూమి మీద నివసిస్తున్న జంతుజలా వ్యవస్థ పై పవర్ పాయింట్ ప్రొజెక్టర్ ద్వారా వివరించడం జరిగింది.. స్పోర్ట్స్ పాఠశాల ఆవరణంలో విద్యార్థుల చేత మొక్కలు నాటించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ పద్మ రావు, బీట్ ఆఫీసర్లు లవాన్ కుమార్,వీర్ సింగ్, లక్ష్మణ్, రజిని, పాఠశాల ఉపధ్యాయులు సారయ్య తదితరులు పాల్గొన్నారు..

## దోబి గాట్ మంజూరు కొరకు ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇచ్చిన రజక సంఘం నాయకులు

**జైపూర్, నేటిధాత్రి :**
జైపూర్ మండలం రామారావు పేట గ్రామంలోని రజకులకు దోబి గాట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత కొంతకాలంగా మా ఊరి చెరువు కట్టపై బట్టలు ఉతుకుతూ జీవనం సాగించే వాళ్లము కానీ సింగరేణి నీళ్లు చెరువులోకి చేరి చెరువు నీళ్లు కలుషితం,కాలుష్యం అవడంవల్ల గ్రామ ప్రజలు మాతో బట్టలు ఉతికించుకోవడం లేదు.మేము మా జీవనోపాధి కోల్పోతున్నాము. మా జీవనోపాధి కొరకు ధోబి గాట్ ఏర్పాటు చేస్తే మాకు మళ్లీ జీవనోపాధి దొరుకుతుందని ఎమ్మెల్యేకి తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం మండే పల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛతం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపిటిసి ఉప సర్పంచ్ విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత మరియు హనుమాన్ చాలీసా పుస్తకాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు ఇంత ఉభయ పడతాయని ఆ దిశగా ఎదగాలని విద్యార్థులకు భక్తి పుస్తకాలు అందజేయడం జరిగిందని విద్యార్థిని విద్యార్థులు చదువుల చురుగ్గా పాల్గొంటూ తల్లిదండ్రులు వారి మీద పెట్టుకుని ఆశలు నెరవేర్చాలని భవిష్యత్తులో బాగా చదివి ముందుకెళ్లాలని ఈ సందర్భంగా గ్రామంలోని కొందరు స్కూలుకి తమకు తోచిన విధంగా పాఠశాలలో. చదువుకోవడానికి కావలసిన వస్తువులు ఇవ్వడానికి ముందుకు వచ్చారు, ఇట్టి కార్యక్రమంలో మండపల్లి మాజీ సర్పంచ్ శివ జ్యోతి మాజీ ఎంపిటిసి స్వప్నలింగం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీపీపీ సమస్యలపై సింగరేణి డైరెక్టర్లను కలిసిన హెచ్ఎంఎస్ నాయకులు



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఎస్టిపిపిలో పలు సమస్యలపై హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం డైరెక్టర్ సత్యనారాయణ మరియు డైరెక్టర్ కె. శ్రీనివాస్ ను కలిసి సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నాయకులు సమస్యలపై చర్చించారు. అలాగే పలు సమస్యలపై కూడిన వినతి పత్రాన్ని సింగరేణి డైరెక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్,జనరల్ సెక్రటరీ విక్రమ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సాయి కృష్ణారెడ్డి,చిప్పకుర్తి సంపత్, నవీన్ పాల్గొన్నారు.

## తినే ముందు తిన్న తర్వాత చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### గ్రామంలో జరంపై సర్వే ఏఎన్ఎం రాజా రిబ్బిక



**చేర్యాల, నేటిధాత్రి :**
చేతులను పరిశుభ్రంగా తినేముందు చిన్న తర్వాత చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏఎన్ఎం రాజా రిబ్బిక అన్నారు. గురువారం పెదరాజపేట గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అనంతరం విద్యార్థులకు అవగాహన కల్పించారు. మనం తిన్న తర్వాత తినకముందు చేతులను ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలో అవగాహన కల్పించారు. మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం గ్రామంలో జ్వరం ఎంతమందికి వచ్చింది ప్రజల ఆరోగ్యం ఏ విధంగా ఉంది అని గ్రామంలో ఇల్లు తిరిగి జ్వరం సర్వే నిర్వహించి జ్వరం వచ్చిన వాళ్లకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రింగ్ రోడ్ ట్రాఫిక్ రూటు మార్పులు

**ఉప్పల్, నేటిధాత్రి :**
ఉప్పల్ ప్రజలకు, ప్రయాణికులకు విజ్ఞప్తి ఉప్పల్ లోఈరోజు తేదీ 08.8.2024 నిర్వహించబడుతున్న మహంకాళి బోనాలు, ఫలహారము బండ్ల సందర్భంగా ఈ రోజు వరంగల్ నుండి వచ్చే బస్సులు, ఇతర ట్రాఫిక్ ను రాత్రి పది గంటల నుండి రాత్రి రెండు గంటల వరకు ఉప్పల్ బాగాయత్ నుండి నాగోల్ బ్రిడ్జ్ నుండి నాగోల్ మెట్రో రూట్లో ఉప్పల్ రింగ్ రోడ్, హబ్సిగూడ ద్వారా మళ్లించవలెను. అలాగే సికింద్రాబాద్ నుండి వచ్చే ట్రాఫిక్ ను ఉప్పల్ రింగ్ రోడ్ నుండి నాగోల్ మెట్రో నుండి ఉప్పల్ బాగాయత్, టాయోటో యూ టర్న్ నుండి బోడుప్పల్ రూట్లో మళ్లించగలరు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా చూసుకోగలరు. ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రాచకొండ, కమిషనరేట్.

## కాంగ్రెస్ చేసిన విమర్శలను వెంటనే విరమించుకోవాలి

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జిల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ మాట్ల మధు మాట్లాడుతూ నిన్న ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేశారని వారు ప్రతిపక్షంలో ఉన్నారా పాలకపక్షంలో ఉన్నారా కాంగ్రెస్ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారని సిరిసిల్లలో అభివృద్ధి జరగా లేదని చెప్పడం వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిది కాదని ఇదేనా మీ కాంగ్రెస్ పార్టీ నేర్పిన నీతి అని అధికారంలోకి వచ్చి 9 నెలలైనా తట్టుడు మట్టి పోయని మీరు కేటీఆర్. ను విమర్శించడం మంచిది కాదు అని ఏ అధికార హెూదాతో ప్రభుత్వ కార్యక్రమాల్లో కేకే మహేందర్ రెడ్డి పాల్గొంటున్నారు అని ఒక సీనియర్ న్యాయవాదిగా పనిచేసిన ఆయనకు తెలియదా చేనేత రంగానికి అండగా ఉండి కేటీఆర్ చేనేత కార్మికుల ఆత్మహత్యలు చూసి చెల్లించి 50 లక్షల నిధిని ఏర్పాటు చేసింది.కేసీఆర్ కాదా సిరిసిల్లలో బతుకమ్మ ఆర్డర్ వర్కుటు ఓనర్ పథకం నేతన్న బీమా వంటి అనేక సంక్షేమ పథకాలు తెచ్చిన కేటీఆర్‌ను విమర్శించడం సరికాదని మా ప్రభుత్వంలో చేనేత కార్మికుల ఆనందంగా ఉంటే ఇప్పటిమీ ప్రభుత్వంలో నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటన కనబడతలేరా నేతన్నల ఆగం చేసింది మీరు వారికి అండగా ఉండి ఆదుకున్నది మేము కేవలం 10 సంవత్సరాలలో. సిరిసిల్ల ఇంత అభివృద్ధి జరిగిందో మీకు కనిపియ్యడం లేదా 30 సంవత్సరాల ప్రజా జీవితంలో రెండుసార్లు సర్పంచ్గా పోటీ చేసి గెలిచిన ప్రజల పక్షాన నిలబడిన జిల్లా అధ్యక్షుని పై. విమర్శలు చేయడం సరికాదని మేము అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సగమైన చేసి చూపించాలని ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి తులం బంగారం రైతు భరోసా ఏది ఉద్యోగ బరితీలుఏమీ మా ఉద్యమ పార్టీపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకోమని సిరిసిల్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఒక రోల్ మోడల్ గా చేసిన ఘనత కేటీఆర్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అసలు అధికారంలో ఉన్నారా పాలక పక్షంలో ఉన్నారా అలాంటివారు విమర్శలు చేయడం మానుకోవాలని మరోసారి కెసిఆర్ ను గాని కేటీఆర్ ను గానిమా నాయకులపై విమర్శలు చేస్తే. ఊరుకునేది లేదని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో కొయ్యడ రమేష్ అబ్బడి అనిల్ రెడ్డి చిలువేరి చిరంజీవి గుండు ప్రేమ్ కుమార్ అమర్రావు అఫ్రోజ్. తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై పర్యటించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**జైపూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం ఎస్సీ కాలనీలో జైపూర్ మండల్ యూత్ అధ్యక్షుడు అసంపల్లి శ్రీకాంత్ తో బైకుపై కాలనీలో తిరుగుతూ పలు సమస్యలపై ఆరా తీశారు. కాలనీ వాసులతో మాట్లాడుతూ మీకు ఏ సమస్యలు ఉన్నా మా దృష్టి తీసుకొస్తే అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారం అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే వర్షాకాలంలో శుభ్రత పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండల్ అధ్యక్షుడు ఎండి. ఫయాజ్, యూత్ అధ్యక్షులు అసంపల్లి శ్రీకాంత్, సిహెచ్.లింగయ్య,సిహెచ్. వెంకన్న, అసంపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**కొత్తగూడ, నేటిధాత్రి :**
ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుళ్లపల్లి కి చెందిన సిరబోయిన ప్రశాంత్ కు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రూప్సింగ్. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, ఇరుప రాజేశ్వర్ సర్పంచ్, చొప్పరి కుమారస్వామి మండల నాయకులు,తోలేం అనంతరావు. గుంజేడు గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్దకాసు మల్లేష్.దేగల భద్రయ్య, మెరుగు ఐలయ్య, గుంటుక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
09-08-2024 శుక్రవారం

# మొక్కల పెంపకం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

**- వర్ధన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్.**



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'స్వచ్ఛధనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని పుస్సోక్స్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎస్సైలు ప్రవీణ్ కుమార్, రాజు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. వర్ధన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మానవమనుగడ ప్రశాంతంగా కొనసాగాలంటే మొక్కలు నాటి కాపాడాలని అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డీవైఎఫ్ఐ, డీబీఎస్ఎఫ్ నాయకుల ధర్నా

**ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించాలని డిమాండ్**



**పరకాల, నేటిధాత్రి :**
పరకాల పట్టణ కేంద్రంలో డిబిఎఫ్,డివైఎఫ్ఐ,ఎబివిఎస్ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయాలనీ ధర్నా నిర్వహించారు. డిబిఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంబాల అనిల్,ఎబివిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఇంటర్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలని డిమాండ్ చేసారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఫీజు రెయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలనీ అన్నారు. రెయింబర్స్మెంట్ విడుదల చేయక ప్రైవేట్ విద్యాసంస్థలు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని అన్నారు. వెంటనే మధ్యాహ్న భోజనపథకాన్ని, రెయింబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థుల పక్షాన ప్రభుత్వం నిలుచొవాలని అన్నారు. సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తున్న కాలేజ్ పర్మిషన్ రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిరామ్ మనోజ్,ఈశ్వర్,నరేష్, రమేష్, రమ్య,సంధ్య, రజిని, అనూష విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్**

**నేటిధాత్రి, కమలాపూర్ (హనుమకొండ) :**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో గల వందేళ్ళ చరిత్ర కలిగిన పురాతన బాలుర పాఠశాల భవనము శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతుందని ప్రభుత్వం వెంటనే నూతన భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.







వందేళ్ళ చరిత్ర కలిగి వేలాది మందికి విద్యా బోధన అందించి, ఉన్నత పదవులు అందించిన ఉప్పల్ బాలుర పాఠశాల నేడు ప్రభుత్వ నిరాదరణకు గురి కావడం, భవన సముదాయం శిథిలావస్థకు చేరుకుందని,ఎప్పుడు కూలుతుందో తెలియక విద్యార్థులు,ఉపాధ్యాయులు బిక్కు బిక్కు మంటూ భయాందోళనకు గురవుతున్నారన్నారు. సరియగు తరగతి గదులు లేక విద్యార్థులు ఇరుకు గదుల్లో విద్యాభ్యాసం కొనసాగిస్తూ అవస్థలు పడుతున్నారని వెంటనే నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మించాలని కోరారు. అదేవిధంగా పాఠశాలలో మరుగుదొడ్లు వంటశాల లేక విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కలిగించాలని, పాఠశాలకు పునర్వైభవం కలిగించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఏ పాఠశాలకు కూడా ఇంత పెద్ద ఆట స్థలం లేదని వారసత్వ సంపద,చరిత్ర కలిగిన ఈ పాఠశాలను తక్షణమే పునర్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కళ్యాణ్ పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
నూతనముగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాలలో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో ర్యాగింగ్‌పై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఓ ప్రకటన చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాపంస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు,ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల యాజమాన్యం తో పాటు అధ్యాపకులు తరచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలి. ఎవరైనా కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడుతున్నట్లుగాని, ర్యాగింగ్ గురివుతున్నట్లుగా విద్యార్థులు మౌనంగా ఉండకుండా తక్షణమే డయల్ 100 నంబర్ సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.

# హసన్ పర్తి మండల మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షునిగా సందెల రాజు



**హసన్ పర్తి / నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంఎస్పి పార్టీ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎంఎస్పి సీనియర్ నాయకులు ఆరెపల్లి ప్రవీణ్ మాదిగ మరియు ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి ఆధ్వర్యంలో ఎంజెఎఫ్ మాదిగ జర్నలిస్టుల ఫోరం హసన్ పర్తి మండల కమిటీని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా (ఎంజెఎఫ్) హసన్ పర్తి మండల మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షునిగా సందెల రాజు, ఉపాధ్యక్షులుగా రేనుకుంట్ల దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రామంచ మధుకర్, సహాయ కార్యదర్శిగా పోడెపాక శ్రీకాంత్, కోశాధికారిగా బోక్కరాజు, మరియు గౌరవ అధ్యక్షులుగా సింగా రపు బాబు సలహాదారులుగా రాజారాప బిక్షపతి మరియు కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పట్టణాభివృద్ధి విషయంలో పనులు వేగవంతం చేయాలి

- పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యుఎస్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం
- గ్రామాల్లో ఏసమస్యలు ఉన్న సత్వరమే పరిష్కరిస్తా : ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, నేటిధాత్రి :**
పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ మరియు ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను గుర్తించి,వెంటనే పూర్తి చేయాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు తన దృష్టికి తీసుకురావాలని,గ్రామాలలోనీ సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయిస్తానని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఆయన అధికారులక సూచించారు. నూతనంగా మంజూరైన పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న రహదారులు, మంచినీటి, పైపులైన్ల పనుల పురోగతిని ఎంఎల్ఏ అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసికొని నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామాలలో కొత్తగా ప్రతిపాదించిన పనుల నిర్మాణాలకు అంచనా వ్యయాన్ని సిద్ధం చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# పరకాలలో న్యాయవాదుల బైకు ర్యాలీ



**పరకాల, నేటిధాత్రి :**
జనగామ న్యాయవాది అమృత రావు దంపతుల మీద జనగామ సీఐ మరియు ఎస్ఐ చేసిన దాడిని ఖండిస్తూ గురువారం రోజున హన్మకొండ జిల్లా పరకాల న్యాయవాదులు విధులను బహిష్కరణ చేస్తూ బైక్ ర్యాలీతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పరకాల ఆర్డీఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల మీద దురుసుగా ప్రవర్తించిన పోలీసు వారిపై కఠిన చర్యలు తిడుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్,వేణు,రాహుల్ విక్రమ్,రఫీ,జె రాజు,పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి :**
హనుమకొండ రామారంలోని తులసి గార్డెన్‌లో మాజీ సర్పంచ్ చిర్ర విజయ్ కోడలు ముంజ సాహిత్ - నరేష్ గౌడ్ గార్ల వివాహ మహోత్సవంలో పాల్గొని తదనంతరం ఆకుతోట కన్వెన్షన్ హాల్ నందు వర్ధన్నపేట టౌన్ ప్రాంతానికి చెందిన మల్లె పాక అమరేందర్ పుత్రిక డాక్టర్ రోషిని - వివేక్‌ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట టేస్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేకర్ రావు, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్ తుమ్మ రవీందర్, మాజీ ఎంపీటీసీ కందికొండ రాజ్ కుమార్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, నాయకులు కృష్ణారెడ్డి, అప్సర్, సముద్రాల మధు, చిటూరు రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే-7 గని మేనేజర్ కు వీడ్కోలు



**శ్రీరాంపూర్, (మంచిర్యాల), నేటిధాత్రి :**
శ్రీరాంపూర్ ప్రాంతంలో ని ఆర్కే -7 గనిలో మేనేజర్‌గా విధులు నిర్వర్తించిన శ్రీధర్ పదోన్నతిపై ఆర్కే-5 గ్రూప్ ఏజెంట్ గా వెళ్తున్న సందర్భంగా ఆయనను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ రాజు నాయక్, పి. శ్రీనివాస్, ఆర్. మల్లేష్, గురుమూర్తి, మల్లికార్జున్, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు తక్షణమే మరమ్మతులు చేయిస్తా : ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మూడో డివిజన్ పరిధిలోని అరెపల్లె గ్రామ ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు ఉందని స్థానిక నాయకుల సమాచారం మేరకు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడి పాఠశాల నా యొక్క నిధుల నుంచి తక్షణమే మరమ్మతులు చేయిస్తానని తెలియజేసి అనంతరం అరేపల్లె గ్రామ రైతులు పొలాలకు వెళ్లడానికి కెనాల్ కాల్వ పై బ్రిడ్జి ఏర్పాటు కోసం స్థానిక నాయకులతో కలిసి సందర్శించి అధికారులతో మాట్లాడి త్వరలోనే బ్రిడ్జి నిర్మించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను శీభరాణి - అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్దె పెద్దన్న, గాదె రాము, సంపత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ బాలాజీ నగర్ లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటి అలాగే ప్రతి ఒక్కరూ తమ నివాసులలో విరివిగా చెట్లను నాటాలని తెలియజేసి అనంతరం అదే కాలనీలో వాటర్ ట్యాంక్ అధికారులతో కలిసి క్లీన్ చేయించే తదనంతరం రెడ్డిపాలెం గ్రామ సమీపంలో ఉన్న చెరువును ఉన్న చెత్తను క్లీన్ చేయించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ నివాసం నందు పూల కుండీలో కానీ ఇది పరిసర ప్రాంతాల్లో నీళ్లు ఉండకుండా చూసుకోవాలని దానివల్ల డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులకు గురికాకుండా చూసుకోవాలని మీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేసి ప్రజలందరు మీరు నిల్వ ఉండకుంట చూసుకోవాలని విజ్ఞప్తి చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, వార్డ్ ఆఫీసర్ సంతోష్, మరియు మున్సిపల్ అధికారులు, కార్మికులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం బుద్ధారం గ్రామంలో ఎస్సీ కాలనీ మూడవ సెంటర్ అంగన్వాడి చుట్టూ ప్రాంతాల్లో విష జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు పాటించాలని అంగన్వాడీ టీచర్ ఆలూరి కోమల అంగన్వాడి పరిధి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు వర్షాకాలంలో వచ్చే విష జ్వరాల నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే మన చుట్టూ పక్కల ఉండే మురికి నీరు నిలువలను శుభ్రపరచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని కోమల అన్నారు గ్రామ ప్రజలకు ఇంటి చుట్టు ప్రక్కల అపరిశుభ్రమైన నీరు నిలువలు తాగి పడేసిన కొబ్బరి బొండాలు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నీరు నిల్వ ఉన్నట్లయితే అందులో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ కలగజేసేటటువంటి దోమలు అధికంగా ఉంటాయని అలాంటి వాటిని గుర్తించి నీరును నిల్వ ఉండకుండా పడబోయాలని గ్రామప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా సమ్మక్క ఆశ వర్కర్ గడ్డం సుమలత అంగన్వాడి పిల్లలు తల్లులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

# గంజాయి పట్టివేత

**ఇద్దరి అరెస్టు..**



**నేటిధాత్రి, కమలాపూర్ (హనుమకొండ):**
మండల పరిధిలోని మర్రిపల్లిగూడెం గ్రామ శివారులో గురువారం సాయంత్రం కమలాపూర్ పోలీసులు విధి నిర్వహణలో భాగంగా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తుండగ వారిని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించినట్లు కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన కౌశల్ కే వాట్, ధనుంజయ కుమార్ వద్ద గల బ్యాగులో 510 గ్రాముల ఎండు గంజాయి మరియు సుమారు 75 గ్రాముల చాక్లెట్లను పోలిన గంజాయి లభించినట్లు దీనితో వారిని అదుపులోకి తీసుకుని,గంజాయి స్వాధీన పర్చుకుని, వారి పై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో సిఐ తో పాటు సిబ్బంది వెంకటరమణ, మోహన్, భాస్కర్, మరియు హెూంగార్డ్ శ్రీధర్ పాల్గొనట్లు తెలిపారు.

# దళిత మహిళ సునీతపై దాడికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి

**బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు డిమాండ్**



**పరకాల, నేటిధాత్రి :**
హనుమకొండ జిల్లా పరకాల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో మహిళ సునీతపై జరిగిన దాడిని నిరసిస్తూ కళ్ళకు గంతలు కట్టుకొని పరకాల అమరధామంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం పరకాల పట్టణ అధ్యక్షురాలు మడికొండ రవళి ఆధ్వర్యంలో జరుగగా దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ అంబేడ్కర్,రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ సునీత పై జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండించారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక నియంతృత్వ పాలనలో ఉన్నామా అని అన్నారు. ఈ రోజులలో పోలీసు స్టేషన్‌లలోకి వెళ్తే న్యాయం జరుగుతుందా లేదా మన మీదే దాడి జరుగుతుందా అనే అనుమానంలో ప్రజలందరూ కూడా బ్రతుకుతున్నారని విమర్శించారు. ఈసందర్భంగా దళిత మహిళపై అమానుషంగా దాడి చేసిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని సర్వీస్ నుండి తొలగించాలి అదే విధంగా ఈ ఘటనకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నైతిక భాద్యత వహించాలి కేవలం సస్పెండ్ చేసి,అటాచ్ చేస్తే భాధిత మహిళకు న్యాయం చేసినట్టు కాదు. భాధితురాలు ఎస్సీ కాబట్టి అతనిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. మహిళా యొక్క ఆత్మగౌరవంకి భంగం కలిగించి అవమాన పరిచి చిత్రహింసలు పెట్టాడు కాబట్టి ఆయన పై అట్టెంప్ట్ మర్డర్ కేసు మరియు మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలి బాధిత దళిత మహిళ కు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి ఓ పోలీస్ అధికారి భాధిత మహిళను హింసిస్తే మరో పోలీస్ అధికారి ఎంక్వరీ చేయడం వలన పరదర్శకత లోపిస్తుంది కాబట్టి నిస్పాక్షపాతంగా విచారణ జరుగలంటే హై కోర్ట్ సిట్టింగ్ న్యాయమూర్తి చే విచారణ జరపాలి అని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని శనిగరపు రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శనిగరపు రజినీకాంత్,వినయ్,మోరే వెంకటేశ్వర్లు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ డాక్యుమెంట్ చేసిన వారిని అరెస్టు చేసిన పోలీసులు





**హసన్ పర్తి / నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సీఐ జి సురేష్ అందించిన వివరాల ప్రకారం ఎర్రబోయిన లక్ష్మయ్య నక్కలగుట్ట హనుమకొండ నివాసి తన భూమి ఎల్లాపూర్ గ్రామ శివారులో డాక్యుమెంట్ నెంబర్ 19572 / 2022 సర్వే నెంబర్ 75/సి/1 ఈ భూమిని కొందరు వ్యక్తులు ఫోర్జరీ ద్వారా డాక్యుమెంట్ ను మార్పు చేసి సుమారు నాలుగు ఎకరాల 27 గుంటల భూమిని కబ్జాకు గురి చేశారు. ఇందులో భాగంగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించినందుకు గాను అతనిపై ఫోర్జరీ కేసు నమోదు చేసి వారిని హసన్పర్తి సిఐ జి సురేష్ రిమాండ్ కు తరలించడం జరిగినది.
నిందితుల వివరాలు :
ఏ)1. మండల ఆదిరెడ్డి, తండ్రి సాయిరెడ్డి. వయసు: 71 రెడ్డి కులానికి చెందినవాడు, బిజినెస్ ఇ. నం 2-4-1204/8/10/53, కుడా ఎన్క్లేవ్, లష్కర్ సింగారం హన్మకొండ. - 9494800898.
ఏ)2. కాసర్ల దేవేందర్ తండ్రీ రాజీ రెడ్డీ , వయసు 48 ఇ. నం 2-8-189, వడ్డేపల్లి , హన్మకొండ. 9704222472.
ఏ)3. సిలువేరు సురేందర్ తండ్రి రాజయ్య వయసు 47, ఇ. నం 2-209, మడికొండ కాజీపేట. ఇలాంటి కబ్జాలు పాల్పడిన ఫోర్జరీ కాగితాలు సృష్టించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని సి ఐ తెలిపారు.

# ఆర్థిక సాయం అందించిన యువకుల

**కొనంపేట (నెన్నల్), నేటిధాత్రి :**
నెన్నెల మండలం : కొనంపేట గిరిజన వాడకు చెందిన పంగిడి భీమయ్య (50) అనారోగ్యంతో మృతి చెందారు. నిరు పేద కుటుంబం కావడంతో దశ దిన కర్మ కార్యక్రమంలో భాగంగా హెల్పింగ్ హాండ్స్ ఫర్ కోణంపేట సభ్యులు 3020 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సంస్థ ద్వారా కోణంపేట గ్రామానికి చెందిన నిరు పేదలకు అత్యవసర పరిస్థితుల్లో రక్తం మరియు తోచిన ఆర్థిక సహాయం చేస్తున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక సభ్యులు సోనీ ఫైజోద్దిన్,అంజయ్య, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్,సభ్యులు పరశురామ్, శంకర్ తదతరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలో తీర్మాలపూర్ గ్రామనికి చెందిన వడ్డే యాదగిరి(35) అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ శంకర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, విష్ణు, నర్సింలు, భాస్కర్, నర్సింలు, వెంకటేష్, నర్సింలు, తిరుపతయ్య, ఎల్లయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనంలో స్కూల్ విద్యార్థులకు పరిశుభ్రత పైన అవగాహన

**చేర్యాల, నేటిధాత్రి :**
స్థానిక చేర్యాల మండల కేంద్రంలో చేర్యాల అంగడి బజార్ లో గల గాయత్రి స్కూల్లో ఈరోజు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ కలిసి పరిశుభ్రత మరియు స్వచ్ఛత పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం అయినది... ఇందులో భాగంగా సిహెచ్ సి హెల్త్ నుండి హెచ్. వి. విజయ కుమారి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితానికి మంచి అలవాటు మరియు వ్యక్తిగత శుభ్రత తినడానికి ముందు చేతులు కడుక్కోవడం, విద్యార్థులు గోళ్లు కత్తిరించుకోవాలని పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని వీదుళ్లలో ఉన్న నీళ్ల ట్యాంకర్ల చుట్టూ నీరు నిలవ్వకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని,విద్యార్థులకు సూచించడం అయినది.. అంగన్వాడి టీచర్ తాటిపావలుల కృష్ణవేణి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో దోమల నివారణ గురించి మాట్లాడడం జరిగింది.. విద్యార్థులు తమ ఇళ్ల చుట్టూ చెత్త వేయకుండా డస్ట్ బిన్ లో వేసి చెత్త బండి రాగానే అందులో చెత్త వెయ్యాలని అలాగే ఇంటిలో తల్లి వంట చేస్తున్నప్పుడు శుచి శుభ్రతతో చేతులు కడుక్కొని ఇంటిలో కింద ఏది పడకుండా నీట్గా వంట చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించాలని చెప్పడం జరిగింది.. అలాగే ఆశా కవిత, అంగన్వాడీ టీచర్ స్కూల్ విద్యార్థులతో హ్యాండ్ వాష్ లో ఉన్న ఆరు స్టెప్పుల గురించి ముందుగా సబ్బును చేతిలోకి తీసుకొని అరచేతుల భాగం, చేతుల వెనుక భాగం, వేళ్ళు పైన వేసి వేళ్ళ వెనక భాగం, బొటన వేలు చూపుడు వేలు మధ్య భాగాన్ని రెండవ చేత్తో, చేతి వేళ్ళతో అరచేతి మధ్యభాగం, మణికట్టు భాగం.. ఇలా ఆరు విధాలుగా డెమో చేసి చూపించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గాయత్రి స్కూల్ ప్రిన్సిపల్ ఎండి అక్బర్ అలీ, వైస్ ప్రిన్సిపల్ స్వాతి, కవిత స్వప్న మరియు స్కూల్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది..

# కేరళ వయనాడ్ బాధితులకు అండగా ఉంటాం

➤సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ ➤చేర్యాలలో సీపీఐ విరాళాల సేకరణ



**చేర్యాల, నేటిధాత్రి :**
కేరళ రాష్ట్రం వయనాడ్లో వరద బాధితుల సహాయార్థం కోసం చేర్యాల పట్టణంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ.. వరదలు, కొండచరియలు విరిగి పడి వందలాది మంది ప్రాణాలను బలికొన్నాయని, ఇది హృదయ విదారకమైన సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. ధీన పరిస్థితిని ఎదుర్కొంటున్న వయనాడ్ ప్రకృతి విపత్తు బాధితులను ఆదుకోవడం మన సమిష్టి బాధ్యత అని అన్నారు. పశ్చిమ కనుమల వెంట విస్తరించి ఉన్న పచ్చని పర్వత ప్రాంతమైన వయనాడ్, కేరళను సందర్శించే ప్రజలకు ప్రధాన పర్యాటక కేంద్రం అని తెలిపారు. కొబ్బరి, తాటి చెట్లు, దట్టమైన అడవులు, వరి పొలాలు, ఎత్తైన శిఖరాలు గొప్ప ప్రకృతి దృశ్యాలతో అలంకరించి ఉంటాయని తెలిపారు. వీటిని రంక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చేర్యాల ప్రజల సహాయం వయనాడ్ ప్రజలకు, గాయపడిన వందలాది మంది బాధితులకు తక్షణ సహాయాన్ని పొందడంలో సహాయపడుతుందని, తెలిపారు. ప్రకృతి విపత్తుతో నిర్వాసితులుగా మారి, ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలవడం దేశ ప్రజల బాధ్యత అని, వారికి తక్షణ సహాయం, పునరావాసం అందించడానికి ప్రజలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, నాయకులు జంగలి యాదగిరి, పొన్నబోయిన మమత, మల్లం అంజయ్య, గూడెపు సుదర్శన్, తిగుళ్ల కనకయ్య, గజ్జల సురేందర్, చేరాల స్వామిదాసు, బింగి పోషయ్య, ఎగుర్ల ఎల్లయ్య, సిరిగిరి రాజు, కొమ్ము మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**డీఎస్పీ. రఘు చందర్**



**గొల్లపల్లి, నేటిధాత్రి :**
ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని డీఎస్పీ రఘు చందర్ అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి ఎస్ ఐ చిర్ర సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం, కళాబృందల తో ట్రాఫిక్ నియమాలు గంజాయి వల్ల కలిగే అనర్థాలు, సైబర్ మోసాల, నూతన చట్టాలపై డిఎస్పీ రఘు చందర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.మండలంలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్పై అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నామన్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్ టగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తి గత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ శాతం ప్రమాదలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు వాహన నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్ ఐ సతీష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లేశం, షీ టీమ్ ఎఎస్ఐ భేగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, రాజా పూజిత, కళాబృందం సభ్యులు కమల్, రమేష్ శ్రీనివాస్ లు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నన్ను ప్రారంభించేదేవరు..?

➤ప్రారంభోత్సవం పేరుతో నన్ను ఎందుకు అవమానిస్తున్నారు..?
➤మొగుళ్ళపల్లి గ్రామపంచాయతీ ఆవేదన

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
నన్ను ప్రారంభించేది ఎవరు..? ప్రారంభోత్సవాల పేదతో నన్ను ఎందుకు అవమానిస్తున్నారని..మొగుళ్ళపల్లి నూతన గ్రామపంచాయతీ ఆవేదన చెందుతుంది. గత ప్రభుత్వ హాయంలో రూ.20 లక్షల వ్యయంతో తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మారావు అన్ని హంగులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవానికి అన్ని






అడ్డంకులే ఎదురవుతున్నాయి. గ్రామపంచాయతీ భవన నిర్మాణం పూర్తి దశకు చేరుకునే దశలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి..భూపాలపల్లి శాసనసభ్యులుగా గండ్ర సత్యనారాయణ రావు గెలుపొందారు. కాగా పూర్తి చేసుకున్న ఈ గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవానికి నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్యేతో ప్రారంభం చేయాలనుకున్నప్పటికీ..అన్ని అడ్డంకులే ఎదురవుతున్నాయని గ్రామపంచాయతీ ఆందోళన చెందుతుంది. నిత్యం ప్రజల సమస్యలను నెరవేర్చేందుకు గ్రామ ప్రజలకు ఆయువుపట్టుగా ఉండే నన్ను ఇలా ప్రారంభించకుండా అవమానించడం ఎందుకు..? అని ప్రశ్నిస్తుంది. జనంతో కలకలలాడే నన్ను వెలవెల బోయేలా చేస్తున్నారెందుకని దుక్కిస్తుంది. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వెన్నుదన్నుగా ఉండే నాపై రాజకీయాలు చేయడం తగదని కోరుకుంటుందీ మొగుళ్ళపల్లి గ్రామపంచాయతీ..ఇప్పటికైనా రాజకీయ జోక్యం విడరాడి..నాపై కరుణ చూపి..నన్ను ప్రారంభోత్సవం చేసి.. ప్రజలకు అందుబాటులోకి తేవాలని మొగుళ్ళపల్లి గ్రామపంచాయతీ ప్రాధేయపడుతోంది.

# మొదటి వార్డులో రేషన్ షాప్ ప్రారంభం

➤ప్రారంభించిన స్థానిక తహసిల్దార్ ➤ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుకు స్పందించాం

**రామాయంపేట (మెదక్),నేటిధాత్రి :**
జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రజా పంపిణీ వ్యవస్థ రామాయంపేట మున్సిపల్ పరిధిలో ఒకటో వార్ ఎస్సీ కాలనీలో గురువారం నూతనంగా రేషన్ షాపును ఏర్పాటు చేశారు. రేషన్ షాపును స్థానిక తహసిల్దార్ రజని కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ కాలనీ నుంచి ప్రజలు రెండు కిలోమీటర్లు ప్రయాణించి రేషన్ తెచ్చుకోవడం చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఆటోలో చార్జీలతో కిరాయి ఎక్కువైతున్నాయని ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తు కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక్కడ రేషన్ షాపును ఏర్పాటు చేస్తున్నామని ఆమె తెలిపారు.. ఇకముందు ప్రతినెలా ఒకటో తారీకు నుండి పదో



తారీకు వరకు రేషన్ పంపిణీ చేయబడుతుందని లబ్ధిదారులు సమయానుకూలంగా రేషన్ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌదరి సుప్రభాత రావు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి. పట్టణప్రధాన కార్యదర్శి అల్లాడివెంకటేష్. విప్లవ కుమార్. శ్రీధర్ రెడ్డి. డాకి స్వామి. భైరం కుమార్., జహీరుద్దీన్. యెనిశెట్టి అశోక్. కౌన్సిలర్లు చిలుక గంగాధర్. దేవుని జయరాజు. సుందర్ సింగ్. కుమార్ సాగర్. తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సక్సెస్, సంపూర్ణ వర్షాలు, 23రోజులు

♦గురువారం మండలంలో రెండు గంటలు కుండ పోత.
♦ఇప్పటికీ అనేక నిరుపేదల గూడు చెదిరిపోయింది, అందని ఆర్థిక సహాయం.
♦గోడలు కూలిపోయిన ఇండ్లలోనే నివాసం, నిరంతర వర్షాలకు బిక్కుబిక్కు బంటున్న పేదలు.
♦కలెక్టర్ నిధుల నుండి కూలిపోయిన ఇండ్లకు మరమ్మత్తు నిధులు అందించి ఆదుకోవాల్సిన అవసరం.

**మహాదేవపూర్ – నేటిధాత్రి :**
వర్షాలు లేక తుఫాను ప్రభావంతో కురిసే వర్షాలపై గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలు రైతాంగం ఆధారపడడం జరుగుతుంది. గత మూడు సంవత్సరాలుగా గులాబ్ తుఫాన్ తో పాటు, ఇతర పేర్లతో పిలువబడే తూఫాన్ ప్రభావం రాష్ట్రంతోపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2023 సంవత్సరంలో భీభత్సవాన్ని సృష్టించింది, అంతేకాకుండా సుమారు 12 మంది ప్రాణాలను తుఫాన్ వరద నువ్వు చిక్కుకుపోయి మృతి చెందడం జరిగింది. ఈ సంవత్సరం మాత్రం వర్షాకాలం సంపూర్ణ వర్షాలతో ప్రజలు రైతులకు సంతోషాన్ని కలగజేస్తుంది. మరోవైపు ఎడతెరపకుండా వర్షాలు కురవడం కొద్దిరోజుల పాటు ముసురు కొనసాగడం తిరిగి కుండపోత వర్షం పడడం తో మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని ప్రజానికం గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడక తప్పలేదు. మండలంలో గోదావరి తో పాటు భారీ ప్రాజెక్ట్ ఉండడం వలన వరద నీటి ప్రభావం ఎక్కువై గ్రామాల సమీపం వరకు వరద నీరు చేరడం జరిగింది. అనేక గ్రామాల్లో పేద వ్యవసాయ కూలి కుటుంబాల గూడు చెదిరిపోయిన సంఘటనలు చోటు చేసుకోవడం జరిగింది. వర్ష ప్రభావం కొనసాగడంతో మండలంలోని మారుమూల ప్రాంతాల ప్రజలు నేటికీ ఇబ్బందులు పడక తప్పడం లేదు.







వర్షాకాలం సీజన్ సంపూర్ణ వర్షాలతో మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని చెరువులు కుంటలు జలమయంతో నిగనిగా లాడుతున్నాయి, సుమారు గత నెల 17వ తేదీ బుధవారం నుండి ప్రారంభమైన వర్షాలు నేటికీ కొనసాగడం సుమారు 23 రోజుల పాటు వర్ష ప్రభావం నామమాత్రంగా తగ్గుతూ వర్షాలు కురవడంతో ప్రజలు రైతాంగం పంటలకు వాతావరణంలో మార్పుకై ఆనందాన్ని వ్యక్తపరచడం ఒకవైపు జరుగుతుంది. కానీ వర్ష ప్రభావం కాస్త కూడా సమయం ఇవ్వకుండా గత వారం రోజుల నుండి గంటా రెండు గంటలకు ఒకసారి కుండపోత వర్షం పడడం తిరిగి కొద్దిసేపు వాతావరణం లో ఎండ ప్రభావాన్ని చూపించినప్పటికీ తిరిగి భారీ వర్షం కొనసాగడం తో ప్రజానికం ఇంట్లకు పరిమితం కావడం జరుగుతుంది. తాజాగా గురువారం మధ్యాహ్నం ఒకటింటి నుండి సుమారు మూడు గంటల వరకు భారీ కుండపోత వర్షం పడడం రెండు రోజులుగా కాస్త చిరుజల్లులతో వర్షం కొనసాగినప్పటికీ భారీ వర్ష ప్రభావం ఉమ్మడి మండలంలో ఒకేసారి భయప్రాంతానికి గురి చేసింది.
గత నెల నుండి మండలంలో కురిసిన వర్షపాతం అత్యధికంగా నమోదు కావడం జరిగింది. మహాదేవపూర్ పలిమెల ఉమ్మడి మండలంలో పెద్ద మొత్తంలో కలిగి ఉన్న చెరువులు కుంటలతోపాటు మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ సరస్వతి బ్యారేజ్ లతోపాటు త్రివేణి సంగమం మొదటి ప్రమాద హెచ్చరిక వరకు చేరడం కూడా జరిగింది. ఇదిలా ఉంటే గత నెలలో కురిసిన భారీ వర్షాలకు మహాదేవపూర్ మండల కేంద్రం తో పాటు అన్నారం, మద్దులపల్లి సండ్రుపల్లి కాళేశ్వరం, పంపిన, పెద్దంపేట, మోదెడు, గ్రామాల్లో అనేక ఇండ్లతోపాటు ఇంటి గోడలు కూలిపోవడం జరిగింది. అధికారులు వివరాలు సేకరించి సుమారు 20 రోజులు గడుస్తున్నప్పటికీ కూడా ఆ కుటుంబాలకు తాత్కాలిక మరమ్మత్తు నిధులు ఇప్పటికీ మంజూరు చేయలేదు, కానీ ఆ పేద ప్రజలు వీరి ఎక్కడ నివసించే పరిస్థితి ఉండకపోవడంతో కూలిపోయిన ఇండ్లలోనే పరదాలు కట్టుకొని మరోవైపు కూలిన గోడల మధ్యలోనే ఉంటూ కాలం గడుపుతున్నారు. దీనస్థితిలో ఉన్న ఆ పేదల ఇండ్లు కూలిపోయినప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం సుమారు 20 రోజులు పూర్తి



అవుతున్నప్పటికీ వర్షాల ప్రభావం కొనసాగుతున్న క్రమంలో కూడా కనీస మరమ్మత్తు నిధులు అందించకపోవడం అధికార యంత్రాంగం పేద ప్రజలపై ఎంత శ్రద్ధ వహిస్తుంది ప్రజలపై అధికార యంత్రాంగానికి ఎంత పట్టింపు ఉంది అనేది ఆ పేదల దుర్భాగ్య పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది.
మండలంలో వర్షాల ప్రభావానికి ఇండ్లు కూలిపోయిన ఆ పేదల పరిస్థితి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి కలెక్టర్ నిధుల నుండి ఇండ్లు కూలిపోయి వాటిలో నివసిస్తున్న పేద ప్రజలకు సహాయాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు ఫోటోలు దిగి వివరాలు రాసుకొని వెళ్లిపోయి 20 రోజులు గడుస్తున్నప్పటికీ కనీస నిధులు



మంజూరు కాకపోవడం, అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి ఉమ్మడి మండలంలో కూలిపోయిన ఇండ్లకు సంబంధించిన వివరాలు అందించారా లేదా ఒకవేళ అధికారులు వివరాలు అందిస్తే ఇప్పటివరకు నిరుపేదలకు కనీస నిధులైన తాత్కాలిక మరమ్మత్తు కొరకు వచ్చేదేమో అని ఆ బాధ్యత పేదలు అంటున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గత నెల వర్షాల్లో పలిమెల మండల పర్యటన పేద ప్రజలకు ఎంతో భరోసా కలిగించింది. బాధిత కుటుంబాలు జిల్లా కలెక్టర్ పై ఎంతో నమ్మకంతో తమకు న్యాయం జరుగుతుందని, చెదిరిపోయిన గూడును కలెక్టర్ సహాయంతో ఈ వర్షాకాలం ఫుడ్ ఎక్కించుకుంటామని ఆశతో ఎదురుచూస్తున్న ఆ గూడు చెదిరిన బాధిత కుటుంబాలకు నిరాశని మిగిలింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే నిధులు మంజూరు చేసి ఇండ్లు గోడలు కూలిపోయి వర్షాల్లో బిక్కుబిక్కుమని జీవనం కొనసాగిస్తున్న ఆ కుటుంబాలకు ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

# 10వ వార్డులో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

**ముఖ్య అతిధులుగా మున్సిపల్ అధికారులు**

**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో గురువారం రోజున స్వచ్ఛదనం పచ్చదనంకార్యక్రమం స్థానిక కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ హాజరై వారు మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం చెట్లు నాటడం, ఇంకుడు గుంతలు,ఇంకా అనేక కార్యక్రమాలు తోపాటు డెంగూ,మలేరియా రోగాలు రాకుండా ఈరోజు దోమల మందు పిచికారి చేయడం జరిగింది.ఇంటి చుట్టూ పరిశుభ్రత ఉంచుకోవడం మనం బాధ్యత వహించాలి అని అన్నారు. ఈ




కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి,వార్డు ఆఫీసర్ శోభ రాణి,జవాన్ సతీష్,ఆర్పీ శిరీష,అంగన్వాడి టీచర్ చంద్రకళ,హంస,ఆశా వర్కర్స్ సరిత,సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

**రూ. 30 వేల ఆర్థిక సాయం**

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో చిన్ననాటి నుండి తమతో చదువుకొని అనారోగ్యంతో అకాల మృతి చెందిన స్నేహితునికి 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించారు గణపురం మండల కేంద్రానికి చెందిన సంగెపు గోపి గతవారం అకాల మృతి చెందగా ఆయన కుటుంబ పరిస్థితిని తెలుసుకొని పూర్వ విద్యార్థులం దరూ వాట్సాప్ గ్రూప్ ద్వారా 1989-90 ఏ, బి, సి సెక్షన్ లకు చెందిన పదవ తరగతి విద్యార్థులందరూ రూ 30 వేలు మృతి చెందిన గోపి కుమార్తె సంగెపు హేమ కు పెద్దకర్మ రోజున గురువారం ఆ మొత్తాన్ని



అందజేశారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాగపురి శ్రీనివాస్ దేశ్ సతీష్ కుమార్ సిహెచ్ సంపత్ పి మల్లికార్జున్ వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రవేశపెట్టిన మహోత్తర పథకం కళ్యాణ లక్ష్మి

➤గత డిసెంబర్ 9 నుంచి జరిగిన పెళ్లిలన్నింటికీ తులం బంగారం ఇవ్వాలి
➤హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**నేటిధాత్రి, కమలాపూర్ (హనుమకొండ):**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పేద బిడ్డల పెళ్లిల కోసం ఉన్నతంగా ఆలోచించి మహోత్తరమైన కళ్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకువచ్చారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలంలో రైతు వేదిక లో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలిగిందని అన్నారు. కెసిఆర్ ఆలోచనతో కళ్యాణ లక్ష్మి పథకం యాభై వేలతో ప్రారంభించి క్రమేపి డెబ్బైఐదు వేల నుంచి లక్ష నూట పదహారులు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలలో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద లక్ష



నూట పదహారు లతోపాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే డిసెంబర్ 9 తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఏ కుటుంబానికి కష్టం,ఆవద వచ్చినా,ఎలాంటి సమస్యనైనా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.




# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

◆ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటుచేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొనడం జరిగింది, అలాగే వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి తో మరియు పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది, చైర్మన్ శ్రీదేవి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి ఇచ్చినా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటాను అని అలాగే బాధ్యతతో పదవి నిర్వహిస్తానని మార్కెట్ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కష్టపడి పని చేసే ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను గుర్తించి వారికి అవకాశాలు కల్పిస్తామని రానున్న రోజుల్లో కార్యకర్తలకు మంచి అవకాశాలు ఉంటాయని వారిని పార్టీ మరవదని కార్యకర్తలు ఎవరు నిరుత్సాహపరవలసిన అవసరం లేదని, కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ దేశానికే మన రాష్ట్రం ఒక రూల్ మోడల్ అని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు ఊబిలోకి నెట్టిందని అన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేశాడని ఆరోపించారు. కష్టకాలంలో ఉండి కూడా సీఎం రేవంత్ రెడ్డి పైసా పైసా పోగేసి రైతు రుణమాఫీ చేయడానికి అహర్నిశలు కష్టపడి పని చేశారని అన్నారు. అనంతరం మండలంలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపించేశారు, అంతకుముందే మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను ప్రారంభించారు, అలాగేరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ చిట్యాల మొగుళ్లపల్లి టేకుమట్ల మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి ఘటన జడ్చర్ల పట్టణంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జడ్చర్ల మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన సింగీ దాసు చెన్నయ్య (40) పెయింటర్ గా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన అవసర నిమిత్తం జడ్చర్ల పట్టణానికి వెళ్లి తన సొంతగ్రామమైన కిష్టారం గ్రామానికి గురువారం రోజు అందాద మధ్యాహ్నం 12 :30 నిమిషాలకు తిరిగి వస్తుండగా ఏఎస్ఆర్గార్డెన్ ఎదురుగా ఎన్ హెచ్ హైవేపై ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై వెళుతు తుండగా అతి వేగంతో వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం చెన్నయ్యను ఢీకొనడంతో కుడికాలు /కుడి చెయ్యి పూర్తిగా విరిగిపోయింది. అటు నుంచి వెళుతున్న వాహనదారులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా 108 లో హైదరాబాదుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాపు చేసునట్లు జడ్చర్ల ఎస్.ఐ తెలిపారు.



▶▶ కీవ్‌పై వ్లాదిమిర్ పుతిన్ ఆరోపణ

▶▶ కాల్పులకు పాల్పడిందని వెల్లడి

# రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ బలగాలు

**డేస్క్, నేటిధాత్రి:**
మాస్కో, ఉక్రెయిన్ బలగాలు సరిహద్దు దాటి తమ భూభాగంలోకి వచ్చాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు. ఉక్రెయిన్ మిస్సైళ్లు సహా వేర్వేరు ఆయుధాలతో నివాస భవనాలు, అంబులెన్సులపై దాడికి పాల్పడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. కర్స్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ సైన్య ప్రవేశించినట్టు రష్యా రక్షణ శాఖ సైతం ఆరోపించింది. రెండేళ్లుగా ఇరు దేశాల మధ్య సాగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్ తమ భూభాగంలోకి ప్రవేశించిందని రష్యా ఆరోపించడం ఇదే మొదటిసారి. సదా పట్టణం వద్ద ఒకేసారి ఉపరితలం, వాయు మార్గాల్లో ఉక్రెయిన్ దాడికి పాల్పడినట్టు రష్యా అధికారవర్గాలు చెప్తున్నాయి. అయితే, ఇంకా రష్యా భూభాగంలోనే ఉక్రెయిన్ సైన్యం ఉందా అనే అంశంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కాగా, ఉక్రెయిన్ కూడా ఈ విషయంపై స్పందించలేదు.

## ట్రంప్ హత్యకు పాకిస్థానీ కుట్ర

**వాషింగ్టన్, ఆగస్టు 7:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మరో ఇద్దరు రిపబ్లికన్ నేతలను హత్య చేయడానికి జరిగిన కుట్రను ఎఫ్‌బీఐ భగ్నం చేసింది. తమ దేశ నేతలను కిరాయి వ్యక్తులతో హత్య చేయడానికి కుట్ర జరిగిందని, దీని వెనుక ఇరాన్ హస్తం ఉందని ఎఫ్‌బీఐ ఆరోపించింది. ఈ కుట్రకు సంబంధించిన ఒక పాకిస్థాన్ దేశస్థుడిని అరెస్ట్ చేసినట్టు యూఎస్ జస్టిస్ డిపార్ట్‌మెంట్ మంగళవారం వెల్లడించింది.

# ఆగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు

▶▶ రిజిస్టర్లు పౌష్టిక ఆహారం పరిశీలన. డి.ఆర్.డి.వో.

**గొల్లపల్లి నేటిధాత్రి:**
అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అధికారులు గురువారం జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలంలోని ఇబ్రహీంనగర్ సెక్టార్ లోను రాఘవపట్నం నాలుగు అంగన్వాడీ సెంటర్ ను జిల్లా డి.ఆర్.డి.వో. డిపివో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నారు. అంగన్వాడి కేంద్రంల్లో వారు పెడుతున్న పౌష్టికాహారని అడిగి తెలుసుకున్నారు. పిల్లల మానసిక అంశాలను గమనిస్తూ ఉండాలని సూచించారు. కేంద్రంలో ఉన్న పిల్లలను అక్షరాలు, రైమ్స్ వారితో చెప్పించారు. కేంద్రంల్లో ఉన్న చిన్నారులను వారి శరీరం బరువును జిల్లా అధికారులు స్వయంగా పరిశీలించారు. చిన్నారుల బరువు తగ్గుదల గల కారణాలను విశ్లేషించి తదనుగుణంగా పోషక ఆహారాన్ని అందించాలని



అధికారులు పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంల్లో ఉంటున్న పిల్లల బరువు, ఎదుగుదల తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రిజిస్టర్లను హాజరు పట్టికను జిల్లా అధికారులు పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న భోజన సదుపాయాల గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డివో .డిపివో మండల ఎంపిడివో రాంరెడ్డి. ఎంపీవో సురేష్ రెడ్డి. పంచాయితీ కార్యదర్శి. అంగన్వాడి టీచర్లు వి. రమాదేవి. జలజ. ఎస్ రమాదేవి. ఆయా శోభ. ఏ ఎన్ ఎం బుజ్జమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీవో కు వినతి పత్రం ఇచ్చిన పంచాయతీ సిబ్బంది



**గొల్లపల్లి నేటిధాత్రి:**
గ్రామాల్లో చెత్త చెదారంతో పాటు అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో శుభ్రం చేస్తూ గ్రామాల్లో పరిశుభ్రత కోసం పాటుపడుతున్న పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి, వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించి పర్మినెంట్ చేయాలి. కార్మికుల వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి, పిఆర్ సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకొని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి. కారోబార్, బిల్ కలెక్టర్లకు కార్యదర్శులుగా నియమించి అర్హత కలిగిన సిబ్బందిని పర్మినెంట్ చేయాలి. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించి పెన్షన్ సౌకర్యం కల్పించి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. 2011 జనాభా ప్రకారం కాకుండా ప్రస్తుత జనాభా ప్రతిపాదికన పనిచేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలని తమ సమస్యలు పరిష్కరించకుంటే 48 గంటల నిరాహార దీక్ష చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు జంగిలి ఎల్లయ్య, సాతల మహేష్, సురేష్, గణేష్, సాయికుమార్ గంగ స్వామి, రవీందర్, లక్ష్మి, పోసవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**భద్రాచలం, నేటిధాత్రి:** ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న ఇంకా ఆదివాసులపై దాడులు, దోపిడీ జరుగుతూనే ఉన్నాయని చర్ల మండలం కలివేరులో సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సధస్సులో ఏఐటిఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం మండల నాయకుడు కారం సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి కార్యదర్శి ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో ఆదివాసీలను అడవులనుండి గెంటి వేయడం కోసం ప్రయత్నాలు ప్రభుత్వాలు పాలకులు చేస్తున్నారని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం ఆక్రమించుకోవడం అక్రమ కేసులు పెట్టడం ఆదివాసీలను వేధించడం నూతన ఆర్టీసీ సంరక్షణ నియమాలలో భాగమేనని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక చర్య నిరసిస్తూ ఈ నెల 9న



ప్రపంచ ఆదివాసి దినోత్సవం సదస్సులలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి ముత్తయ్య సీతమ్మ సమ్మక్క లక్ష్మి ఆదిలక్ష్మి వెంకటమ్మ సప్త నాగలక్ష్మి జ్యోతి కౌసల్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వము ఇచ్చిన వివిధ హామీలను వెంటనే అమలు చేయాలి

**హనుమకొండ, నేటిధాత్రి:**
సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరు లేనందున అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన వివిధ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో వినతి పత్రం సమ ర్పించడం జరిగింది. హనుమకొండ డివిజన్ నాయకులు అర్షం అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్ క్రిష్ణారావు, సుధాకర్ రావు, శివ, గడ్డం సదానందంలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ గడ్డం సదానందం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వినతి పత్రం ద్వారా క్రింది డిమాండ్ లను వెంటనే పరిష్కరిం చాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. గడ్డం సదానందం మాట్లాడుతూ గత 10,15 సం౹౹ఎరాల కాలం గా అనేక మందికి "రేషన్ కార్డులు" ఇవ్వలేదు. "రేషన్ కార్డులు" లేక పోవడంతో రేషన్ అందక పోవడం, ఆరోగ్యశ్రీ వైద్యానికి, నేడు రుణమాఫీకి, ఉచిత కరెంట్ లాంటి సంక్షేమ పథకాల ప్రయో జనం పొందని స్థితి నెలకొని వుందని అన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలలో భాగంగా మేము మా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా లోని వివిధ గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపినామని తెలిపారు. ఆమేరకు అర్హులైన వారి వివరాలను తమరి దృష్టికి తీసుకువస్తున్నా మని వివరిస్తూ తమ వైపున కూడా మరింత గా క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి తక్షణ మే రేషన్ కార్డులు మరియు పూర్తిగా స్వంత ఇండ్లు లేని వారికి ఇండ్లుమంజూరు చేయవలెనని అడిషనల్ కలెక్టర్ శ్రీ ఎ వెంకట్ రెడ్డి గారిని కోరారు.



**డిమాండ్లు :-**

1). అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలి.
2) అర్హులైన పేదలకు ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి, గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలి.
3). ప్రభుత్వ వాగ్దానం ప్రకారం పెన్షన్లు పెంచి, అర్హులైన వారందరికీ ఇవ్వాలి.
4). రైతాంగ రుణాలను రద్దు చేయడంతోపాటు, కొత్త రుణాలు ఇవ్వాలి. పంటల భీమా పథకం జూలై, ఆగస్టు నెలల్లోనే అమలు చేయాలి.
5). వాస్తవ సాగుదారు లందరికి రైతు భరోసా అందించాలి. 20 ఎక రాల లోపు వున్న వారిని ఎంపిక చేసి 10 ఎకరాల వరకు మాత్రమే రైతు భరోసా అందించాలి. అలాగే కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలి.
6). ధరణి సమస్యలను తక్షణమే పూర్తిగా పరిష్కరించాలి.
7). వ్యవసాయ కార్మికు లకు ప్రభుత్వం ప్రకటిం చిన 12 వేల రూ?ల ఆసరా పథకాన్ని తక్షణ మే అమలు చేయాలి.
8) నిర్మాణ రంగ కార్మికు లు, ఇతర అసంఘటిత రంగ కార్మికులకు కూడా వారి జీవన వ్యయానికి అనుగుణంగా పెంచి, ఆసరా పథకాన్ని అమలు చేయాలి.
9). స్కాలర్షిప్పులు, ఫీజు రీఎంబర్ మెంట్ లను వెంటనే విడుదల చేయా లి.
10) పోడు సాగుదారు లందరికి వెంటనే పట్టాలు ఇచ్చి, సాగు హక్కులు కల్పించాలి.



# చంద్రుడిపై నాసా లైట్ హౌజ్!

**వాషింగ్టన్ డీసీ, నేటిధాత్రి:** చంద్రుడి ఉపరితలంపై లైట్ హౌజ్‌ను నిర్మించేందుకు నాసా సమాయత్తం అవుతున్నది. చంద్రుడి పైకి వెళ్లాలనుకొనే వ్యోమగాములు, రోబోలకు ఉపయోగపడేలా ఈ లైట్ హౌజ్ ఏర్పాటుకు నిర్ణయించినట్టు తెలిపింది. దీని కోసం ఇప్పటికే లూనార్ నోడ్ 1 (ఎల్ఎన్-1) నావిగేషన్ వ్యవస్థను పరీక్షించారు. గత ఫిబ్రవరిలో చంద్రుడిపై 30 నిమిషాల పాటు లైట్‌ను వెలిగించినట్టు నాసా తెలిపింది. లోకల్ నెట్‌వర్క్ ఏర్పాటు చేసి సుస్థిరమైన లైట్ హౌజ్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధం అవుతున్నామని వివరించారు.



# అమెరికా జాతీయ పక్షిగా బాల్డ్ ఈగల్

**వాషింగ్టన్, నేటిదాత్రి:**
అమెరికా జాతీయ పక్షిగా 'బాల్డ్ ఈగల్'ను గుర్తిస్తూ ఆ దేశ సెనెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 240 ఏండ్లుగా ఈ పక్షిని అమెరికాలో అధికార చిహ్నంగా వాడుతున్నా, జాతీయ పక్షి హెూదా మాత్రం ఇప్పటివరకు దక్కలేదు. రెండు వందల ఏండ్లకుపైగా ఎదురుచూపులకు ముగింపు పలుకుతూ, సెనెట్ (పార్లమెంట్ ఎగువసభ) జాతీయ పక్షిని తాజాగా ఖరారు చేసింది. ఇందుకు సంబంధించిన బిల్లుకు ఎట్టకేలకు ఆమోదం లభించింది. మిన్నెసోటా డెమొక్రాట్ ఎమి క్లోబుచర్ బిల్లును ప్రతిపాదించగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. 'గత 240 ఏండ్లుగా అమెరికా విలువలకు 'బాల్డ్ ఈగల్' ఒక చిహ్నంగా నిలిచింది. ఇన్నేండ్లకు జాతీయ పక్షిగా గుర్తింపు లభించింది' అని సెనెటర్ ల్యూమిస్ అన్నారు. అమెరికా ఏర్పడినప్పుడు ఆ దేశ రూపకర్తలు 'బాల్డ్ ఈగల్'నే గుర్తుగా ఎంచుకున్నారు. 1940లో ఈ పక్షుల్ని వేటాడటంపై నిషేధం విధించారు.

# బంగ్లాలో అస్థిర పరిస్థితులు

# భారత వీసా సెంటర్లు మూసివేత




**డేస్క్, నేటిధాత్రి:**
పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత ఏర్పడిన విషయం తెలిసిందే. ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారింది. వేలాది మంది నిరసనకారులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. ఆర్మీ రంగంలోకి దిగినప్పటికీ శాంతి భద్రతలు అదుపులోకి రానట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో బంగ్లాలోని భారత దౌత్యాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. వీసా దరఖాస్తు కేంద్రాలను నిరవధికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. బంగ్లా వ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తు సెంటర్లను మూసివేస్తున్నట్లు వెల్లడించారు. తదుపరి నోటీసులు వచ్చేంత వరకూ అన్ని సెంటర్లూ మూసే ఉంటాయని స్పష్టం చేశారు. అస్థిర పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి దరఖాస్తు తేదీపై ఎస్ఎంఎస్ ద్వారా సమాచారమివ్వనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు భారత వీసా కోసం దరఖాస్తు చేసుకునే ఆన్‌లైన్ పోర్టల్‌లో సందేశం పెట్టారు. కాగా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారడంతో పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో అల్లకల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వీడారు. దీంతో రంగంలోకి దిగిన ఆర్మీ దేశాన్ని తమ చేతుల్లోకి తీసుకుంది. త్వరలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్మీ చీఫ్ వకార్-ఉజ్-జమా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవాళ నోబెల్ అవార్డు గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కొలువదీరనుంది. అయితే, ప్రస్తుతం బంగ్లాలో శాంతి భద్రతలు అదుపులోకి రానట్లు తెలిసింది. రాజధాని ఢాకా సహా అనేక నగరాల్లో నిరసనకారులు విధ్వంసానికి పాల్పడుతున్నారు. దీంతో అనేక మంది పౌరులు ప్రాణాలను దక్కించుకునేందుకు దేశాన్ని వీడేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వేలాది మంది ప్రజలు తమకు ఆశ్రయం కల్పించాలంటూ భారత సరిహద్దులకు చేరుకున్న విషయం తెలిసిందే.

## సినిధాత్రి



# నాగచైతన్య నిశ్చితార్థంపై నాగార్జున

అక్కినేని నాగచైతన్య మరో పెండ్లికి సిద్ధమయ్యాడన్న వార్తలపై అధికారిక అప్‌డేట్ వచ్చేసింది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం నాగచైతన్య -నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం జరిగింది. ఇవాళ ఉదయం 9:42 గంటలకు నిశ్చితార్థం పూర్తయింది. ఈ విషయాన్ని నాగార్జున స్వయంగా ప్రకటించాడు. శోభితా ధూళిపాళతో మా కుమారుడు నాగచైతన్య నిశ్చితార్థం ఇవాళ ఉదయం 9:42 గంటలకు జరిగింది. శోభితా ధూళిపాళను మా కుటుంబంలోకి ఆహ్వానిస్తూ.. హ్యాపీ కపుల్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ప్రేమానురాగాలు, సుఖసంతోషాలతో జీవించాలి. ఇద్దరిపై దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాం.. అంటూ నిశ్చితార్థం విషయాన్ని అందరితో షేర్ చేసుకున్నాడు నాగార్జున. కొత్త జంటతో నాగార్జున ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# లక్కీ నంబర్ వచ్చే రోజే షూటింగ్ షురూ



యష్ హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం 'టాక్సిక్'. 'ఎ ఫెయిరీ టెల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ఉపశీర్షిక. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమా షూటింగ్ బెంగళూరులో నేడు (గురువారం) మొదలుకానుంది. ఈ సందర్భంగా యష్, మరో నిర్మాత వెంకట్ కె.నారాయణ.. తమ కుటుంబసభ్యులతో కలిసి శ్రీసదాశివ రుద్ర సూర్య ఆలయం, ధర్మస్థలి శ్రీమంజునాథేశ్వర ఆలయం, సుబ్రమణ్యలోని కుక్కే సుబ్రమణ్య ఆలయం.. ఇలా కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించారు. కొత్త సినిమా మొదలు పెట్టేముందు ఆలయ సందర్శన యష్ అలవాటని సమాచారం. యష్ లక్కీ నంబర్ 8 కావడంతో 8-8-8 అనే నంబర్ వచ్చే రోజున యష్ తన కొత్త సినిమాలను మొదలుపెట్టడం మొదట్నుంచీ రివాజు.

# ధనుష్ జోడీగా కృతిసనన్

కథాంశాల ఎంపికలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్నది బాలీవుడ్ కథానాయిక కృతిసనన్. యాక్షన్ చిత్రాలతో పాటు లవ్‌స్టోరీస్‌కు ప్రాధాన్యతనిస్తూ కెరీర్‌లో దూసుకుపోతున్నది. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. ధనుష్ కథానాయకుడిగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో 'తేరే ఇష్క్ మే' పేరుతో ఓ సినిమా తెరకెక్కనుంది. 'రాంజనా' (2013) తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న ఈ సినిమా బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఈ సినిమా కోసం కథానాయిక అన్వేషణలో ఉన్న దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ చివరకు కృతిసనన్‌ను ఖరారు చేశారని సమాచారం. 'రాంజనా' తరహాలోనే హృద్యమైన ప్రేమకథాంశం కావడంతో కృతిసనన్ వెంటనే ఈ సినిమాకు ఓకే చెప్పిందట. అక్టోబర్‌లో సెట్స్‌మీదకు వెళ్లనున్న ఈ చిత్రానికిఏ. ఆర్‌రెహమాన్ సంగీతాన్నందిస్తున్నారు.





# ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ 31 ఈవెంట్‌కు నో మీడియా కవరేజ్..?

జూనియర్ ఎన్టీఆర్ నటిస్తోన్న దేవర షూటింగ్ దశలో ఉందని తెలిసిందే. ఈ మూవీ పార్టు 1 సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదల కాకముందే ఎన్టీఆర్ 31 సెట్స్‌పైకి వెళ్లనుందని వార్తలు ఇండస్ట్రీ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో రాబోతున్న ఎన్టీఆర్ 31 సినిమా లాంచింగ్ సెర్మనీ ఆగస్టు 9న జరుగనుంది. ఇప్పుడు మరో అప్‌డేట్ టాలీవుడ్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. తాజా వార్తల ప్రకారం రేపు ఎన్టీఆర్ 31 ప్రారంభ కార్యక్రమం సాదాసీదాగా జరుగనుందట. అంతేకాదు ఈవెంట్‌కు మీడియా కవరేజ్ కూడా లేదని తెలుస్తోంది. పూజా కార్యక్రమం పూర్తయిన తర్వాత ప్రొడక్షన్ టీం నుంచి ఈవెంట్‌కు సంబంధించిన ఫొటోలు బయటకు రానున్నాయని ఫిలిం నగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌కు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు వార్తలు వస్తుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇప్పటికే సలార్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రశాంత్ నీల్ ఈ ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ సీక్వెల్ సలార్ 2 పనులతో బిజీగా ఉన్నాడు. మరోవైపు తారక్ కూడా దేవర, వార్ 2 సినిమాలను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఈ రెండు సినిమాల షూటింగ్ షెడ్యూల్‌ను బట్టి ఎన్టీఆర్ 31 రెగ్యులర్ షూటింగ్‌పై క్లారిటీ వచ్చే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

# మరాఠి భాషపై కన్నడ భామ రష్మిక మందన్నా ఫోకస్

ప్రొఫెషనల్‌గా ఉండే నటీనటులకు ఇండస్ట్రీలో కొదవేమి లేదు. అలాంటి యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా పుష్ప ది రైజ్ సినిమాతో జాతీయ స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఈ నేషనల్ క్రష్ బ్యాక్ టు బ్యాక్ భారీ సినిమాలు చేస్తూ పుష్పలోని తగ్గేదే లే అని డైలాగ్ చెప్పకనే చెబుతోంది. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో పుష్ప ది రూల్‌తోపాటు బాలీవుడ్ బడా ప్రాజెక్ట్ కూడా ఉంది. విక్కీ కౌశల్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ మూవీలో విక్కీ కౌశల్ ఛత్రపతి శివాజీ మహరాజ్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇందులో రష్మిక ఛత్రపతి సతీమణి ఏసుబాయ్‌గా నటిస్తోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుంది. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకునే పనిలో పడిందన్న వార్త బీటౌన్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. రష్మిక ఈ ప్రాజెక్టుపై చాలా ఆశలే పెట్టుకుందని, ఏసుబాయ్ పాత్రకు న్యాయం చేయాలంటే ఒరిజినల్ వాయిస్ అయితే బాగుంటుందని భావించిన రష్మిక మరాఠి పాఠాలు నేర్చుకునే పనిలో పడిందట. మొత్తానికి ఏదేమైనా కన్నడ నుంచి ఎంట్రీ ఇచ్చి.. ఓ వైపు తెలుగులో మాట్లాడుతూనే.. మరోవైపు మరాఠి భాషలో ప్రావీణ్యం సంపాదించుకోవాలనే రష్మిక ప్రయత్నానికి అందరూ సెల్యూట్ చేస్తున్నారు. రష్మిక ఖాతాలో ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప ది రూల్, ది గర్ల్‌ఫ్రెండ్, కుబేర, యానిమల్ 2 కూడా ఉన్నాయి.




# మరాఠి భాషపై కన్నడ భామ రష్మిక మందన్నా ఫోకస్

ప్రొఫెషనల్‌గా ఉండే నటీనటులకు ఇండస్ట్రీలో కొదవేమి లేదు. అలాంటి యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా పుష్ప ది రైజ్ సినిమాతో జాతీయ స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న ఈ నేషనల్ క్రష్ బ్యాక్ టు బ్యాక్ భారీ సినిమాలు చేస్తూ పుష్పలోని తగ్గేదే లే అని డైలాగ్ చెప్పకనే చెబుతోంది. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో పుష్ప ది రూల్‌తోపాటు బాలీవుడ్ బడా ప్రాజెక్ట్ కూడా ఉంది. విక్కీ కౌశల్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహి స్తున్నాడు. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ మూవీలో విక్కీ కౌశల్ ఛత్రపతి శివాజీ మహరాజ్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇందులో రష్మిక ఛత్రపతి సతీమణి ఏసుబాయ్‌గా నటిస్తోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుంది. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకునే పనిలో పడిందన్న వార్త బీటౌన్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. రష్మిక ఈ ప్రాజెక్టుపై చాలా ఆశలే పెట్టుకుందని, ఏసుబాయ్ పాత్రకు న్యాయం చేయాలంటే ఒరిజినల్ వాయిస్ అయితే బాగుంటుందని భావించిన రష్మిక మరాఠి పాఠాలు నేర్చుకునే పనిలో పడిందట. మొత్తానికి ఏదేమైనా కన్నడ నుంచి ఎంట్రీ ఇచ్చి.. ఓ వైపు తెలుగులో మాట్లాడుతూనే.. మరోవైపు మరాఠి భాషలో ప్రావీణ్యం సంపాదించుకోవాలనే రష్మిక ప్రయత్నానికి అందరూ సెల్యూట్ చేస్తు న్నారు. రష్మిక ఖాతాలో ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప ది రూల్, ది గర్ల్‌ఫ్రెండ్, కుబేర, యానిమల్ 2 కూడా ఉన్నాయి.






# డబ్బింగ్ పనులు షురూ

ఎట్టకేలకు 'గేమ్‌చేంజర్' రిలీజ్‌పై ఓ అప్‌డేట్ ఇచ్చేశారు చిత్ర నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్. ఈ ఏడాది క్రిస్మస్‌కి గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం అని చెప్పడంతోపాటు ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ ఇస్తూ అభిమానుల్ని ఖుషీ చేస్తున్నారు. ఇయర్ ఎండింగ్‌లో క్రిస్మస్ సెలబ్రేషన్స్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్.. అన్నీ మావే అనే కాన్ఫిడెన్స్ నిర్మాతల్లో కనిపిస్తున్నది. లార్జర్ దేన్ లైఫ్ సినిమాలను తెరకెక్కించడంలో సిద్ధహస్తుడైన శంకర్.. ఇప్పటివరకూ తీసిన సినిమాలను మించేలా 'గేమ్‌చేంజర్'ని రూపొందిస్తున్నారని చిత్రయూనిట్ చెబుతున్నది. హీరో రామ్‌చరణ్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి చేసుకున్నారు. మిగతా షూటింగ్‌ని పూర్తి చేసే పనిలో శంకర్ బిజీగా ఉన్నారు. తాజాగా ఈ సినిమా డబ్బింగ్ పనులు షూరూ అయ్యాయి. పూజా కార్యక్రమంతో చిత్రబృందం డబ్బింగ్ కార్యక్రమాలను మొదలుపెట్టారు. 'ఆల్ సెల్ ఫర్ ద మెగా ఫైర్ వర్క్స్ క్రిస్మస్ 2024' అంటూ డబ్బింగ్ ప్రారంభించిన విషయాన్ని సోషల్‌మీడియా ద్వారా మేకర్స్ ప్రకటించారు. అంజలి, కియారా అద్వానీ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీకాంత్, సముద్రఖని, ఎస్.జె.సూర్య, సునీల్, నవీన్‌చంద్ర ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఎస్.తిరుణావక్కరుసు, స్టోరీ లైన్: కార్తీక్ సుబ్బరాజు, మాటలు: సాయిమాధవ్ బుర్రా, సంగీతం: తమన్.



ఆరోగ్య ధాత్రి

బుధవారం

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హాలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్‌ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

- రెపోరేటులో మార్పు లేదన్న ఆర్‌బిఐ
- యూపిఐ చెల్లింపుల్లో 5 లక్షల వరకు అనుమతి
- వివరాలు వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్



**ముంబై,నేటిధాత్రి:**
విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పులు చేర్పులు చేయకుండా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. పరపతి విధాన కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కూడా రెపో రేటును ఆర్‌బీఐ యథాతథంగా కొనసాగిస్తూ వస్తోంది. ఆర్‌బీఐ బెంచ్‌మార్క్ వడ్డీ రేటును యథాతథంగా కొనసాగించడం ఇది 9వ సారి కావడం గమనార్హం. ద్రవ్యోల్బణం, వృద్ధి అనేవి రెండూ కూడా సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ ఆహార ధరల విషయమంలో అప్రమత్తత అవసరమని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంపీసీ తొలిసారిగా సమావేశమైంది. మొత్తంగా చూస్తే ఇది 50వ సమావేశం. ఈ సమావేశంలో మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురిలో నలుగురు పాలసీ రేటును యథాతథంగా ఉంచాలనే నిర్ణయానికి అనుకూలంగా ఓటు వేశారని శక్తికాంత దాస్ చెప్పారు. ముఖ్యంగా.. సెంట్రల్ బ్యాంక్ నుంచి బ్యాంకులు డబ్బు తీసుకునే రేటు. రెపో రేటు స్థిరంగా ఉండటంతో మన రుణ వాయిదాలో ఎలాంటి మార్పులు చేర్పులు ఉండబోవు. రెపో రేటు తగ్గితే మన హోమ్ లోన్, పర్సనల్ లోన్, కార్ లోన్ వాయిదా తగ్గుతుంది. ఆర్‌బీఐ చివరిసారిగా గతేడాది ఫిబ్రవరిలో రెపో రేటును మార్చింది. ఆ తర్వాత 0.25 శాతం పెరిగి 6.50 శాతానికి చేరుకుంది. ఆహార పదార్థాల ధరలు పెరగడంతో ఏప్రిల్ – మే వరకూ స్థిరంగా ఉన్న ద్రవ్యోల్బణం.. జూన్‌లో మళ్లీ పెరిగింది. 2024–25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం కాగా.. ఒకటి, రెండు, నాలుగో త్రైమాసికంలో 7.2 శాతం, మూడో క్వార్టర్‌లో 7.3 శాతంగా ఉండే అవకాశం. ఆహార ద్రవ్యోల్బణం అనేది నైరుతి రుతుపవనాల కారణంగా దిగొచ్చే అవకాశం ఉంది. 2024–25లో ద్రవ్యోల్బణం 4.5 శాతం.. రెండో త్రైమాసికంలో 4.4శాతం.. మూడో త్రైమాసికంలో 4.7శాతం .. నాలుగో త్రైమాసికంలో 4.3 శాతంగా ఉండవచ్చు. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ విషయానికి వస్తే.. పరిమిత శ్రేణిలోనే ఉంది. భారత విదేశీ మారక నిల్వలు ఆగస్టు రెండు నాటికి రికార్డ్ స్థాయిలో 675 బిలియన్ డాలర్లకు చేరవచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు ఒకవైపు పెరుగు తుంటే.. బ్యాంకుల డిపాజిట్లు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు క్రెడిట్ డిమాండ్‌ను అందుకోవ డంలో ఇబ్బంది పడుతున్నాయి. వ్యక్తిగత రుణ వితరణలో గణనీయ వృద్ధిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. టాపప్ లోన్లు, బంగారు రుణాలను ఇవ్వడంలో ఆర్థిక సంస్థలు పెద్దగా నిబంధనలను పాటించడం లేదు. ఇలాంటి వాటిని అరి కట్టాలి. ఇక ఆర్బీఐ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ట్యాక్స్ టాక్స్ పేమెంట్లపై యూపీఐ లిమిట్‌ను పెంచుతూ నిర్ణయం తీసున్నారు. గతంలో రూ. లక్ష రూపాయలు ఉండే యూపీఐ లిమిట్‌ను రూ.5 లక్షలకు పెంచినట్టు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అంటే ఇప్పుడు యూపీఐ ద్వారా ఒకేసారి రూ. లక్ష వరకూ చెల్లించవచ్చు. కేవలం కొద్ది గంటల్లోనే చెక్ క్లియరెన్స్‌కు చర్యలు తీసుకోవాలని ఆర్‌బీఐ గవర్నర్ ప్రతిపాదించారు. పాత ఇంటి రుణంపై అదనపు రుణం తీసుకుంటున్న తీరుపై శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై ట్యాక్స్ చెల్లించేవారు రూ.5 లక్షల వరకూ ఎలాంటి ఇబ్బందీ లేకుండా యూపీఐతోనే చేయవచ్చు. దీనికి ఎలాంటి అదనపు చార్జీలు వేయరు. చెల్లింపులు డెబిట్ లేదంటే క్రెడిట్ కార్డులతో చేస్తే మాత్రం కొంత చార్జీలు పడతాయి. ఆర్బీఐ ఇలా చార్జీలు పెంచడమనేది కొత్తేమీ కాదు.. గతంలోనూ పలు మార్లు పెంచింది. అంతకుముందు 2023 డిసెంబర్‌లోనే హాస్పిటల్, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ వంటి వాటికి చేసే యూపీఐ పేమెంట్ లిమిట్‌ను ఆర్బీఐ రూ. 5 లక్షలకు పెంచింది. ప్రస్తుతం పన్ను చెల్లింపుల పరిమితిని కూడా పెంచేసింది. సాధారణ యూపీఐ ట్రాన్సాక్షన్ లిమిట్ విషయంలో మాత్రం మార్పేమీ చేయలేదు. అది గరిష్టంగా రూ. లక్ష మాత్రమే ఉంది.



# ఇక గంటల్లోనే చెక్కుల క్లియరెన్స్

- ప్రక్రియలో మార్పులకు ఆర్‌బిఐ సిద్ధం
- వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్

**ముంబై,నేటటిధాత్రి:**
డిజిటల్ యుగంలోనూ బ్యాంకింగ్ సేవల్లో ఏదైనా ఆలస్యం అవుతోందీ అంటే అది చెక్కుల క్లియరెన్సే అని చెప్ప తప్పదు. ఎవరైనా తమ పేరు మీద చెక్కు ఇస్తే దాన్ని నగదు రూపంలో మార్చుకోవడానికి ప్రస్తుతం రెండ్రోజుల సమయం పడుతోంది. ఇతర మార్గాల్లో సత్వరమే నగదు లభిస్తున్న ఈ రోజుల్లో చెక్కులు మాత్రం రోజుల గడువు తీసుకుంటున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దీనిపై దృష్టిసారించింది. కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ జరిగేలా సంబంధిత పక్రియలో కీలక మార్పును ప్రకటించింది. ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా చెక్కులకు సంబంధించి ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ ప్రకటన చేశారు. చెక్కుల క్లియరెన్సుకు ప్రస్తుతం టీ–1 విధానం అమలవుతోందని చెప్పారు. దీన్ని కొన్ని గంటలకు తగ్గించాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ప్రస్తుతం అవలంబిస్తున్న చెక్ ట్రంకేషన్ సిస్టమ్ విధానంలో మార్పులు చేయనున్నారు. బ్యాచ్‌ల వారీగా ప్రాసెసింగ్ కాకుండా.. ఇకపై 'ఆన్ రియలైజేషన్ సెటిల్‌మెంట్' విధానాన్ని అవలంబించనున్నట్లు చెప్పారు. బ్యాంకు పని గంటల్లో చెక్కును స్కాన్ చేసి, ప్రజెంట్ చేసి, కొన్ని గంటల్లోనే పాస్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. దీనివల్ల కొన్ని గంటల్లోనే చెక్కు క్లియరెన్స్ పూర్తవుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలను త్వరలో జారీ చేయనున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. వినియోగదారుల బ్యాంకింగ్ అనుభవాన్ని మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇక నిరంతర చెక్ క్లియరెన్స్‌ను చేపట్టాలన్నారు.

# ఫసల్‌బీమా యోజనతో రైతులకు అండ

## ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో ఆనందం

**నిజామాబాద్,నేటిధాత్రి:**
కేంద్రం తీసుకుని వచ్చిన ఫసల్ బీమాలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతులకు మేలు జరుతుందని కూడా తెలిపింది. రైతులను ఆదుకునే క్రమంలో పసల్ బీమా యోజనలో చేరడం, రైతల కిస్తీకూడా ప్రభుత్వమే భరిస్తుందిన సిఎం, డిప్యూటి సిఎంలు కూడా వెల్లడించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది..ప్రకృతి కరుణించక అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతూ... ఇక వ్యవసాయం వద్దు అనుకునే రైతన్నకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అండగా నిలుస్తోంది. దేశానికి వెన్నుముక రైతు , రైతు పంటలు పండిస్తేనే ప్రజలకు ఐదు వెళ్ళు నోట్లోకి వేలుతాయి. అలాంటి రైతు తాము పండించిన పంటకు అకాల వర్షాలతోనో అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతే అ రైతు పరిస్తితి ఏంటి అనుకునే తరుణంలో ఫసల్ బీమాయోజన వారికి ఆసరాగా నిలిచింది. పంట నష్టపోయిన రైతన్నను అమ్మలా అదుకుంటూతుంది. వ్యవసాయం దండుగ అని గతంలో అన్న రైతుకు వ్యవసాయం పండుగా అనేలా ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలకు బెదరకుండా తమ భూమిని సాగు చేసి వ్యవసాయాన్ని చేసే ధైర్యాన్ని ఇస్తుంది.. ఫసల్ బీమా యోజన పథకం. రైతు తాము పండించే పంట పెట్టుబడి ఎకరాకు అందులో రెండు శాతం ఫసల్ బీమా పథకం ప్రీమియం కడితే చాలు వరిపంటకు ఎకరాకు 34 వేల బీమా ఉండగా అందులో రెండు శాతం అంటే 680 రూపాయలు ప్రీమియం కడితే చాలు అలగే మొక్క జొన్న ... వేరుశనిగే పంటలకు రెండు శాతం ఉండగా పసుపు పంటకు మాత్రం 3.5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంది.. దీంతో రైతుకు ఎదురయ్యే ఇబ్బందులు తెగుళ్ళు .. వడగళ్ళు.. పిడుగులు.. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఆ రైతుకు ఫసల్ బీమా రక్షణగా నిలుస్తుంది.. వీటితో పాటు ఇందులోనే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా పత్తి పంటతో పాటు మిర్చిపంటకు కూడా రైతు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే వాతావరణం అనుకులించాకున్న వేసిన విత్తనం మొలకేత్తకపోయిన రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పెట్టుబడి నష్టపోకుండా ఫసల్ బీమా పథకం అండగా నిలుస్తుంది. పంటకోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంట నష్టాన్ని అంచనా వేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు. గతంలో ఎన్నో పంట బీమా పథకాలు ఉన్న కూడా తాము అకాల వర్షాలతో నష్టపోయేవాళ్ళమని... ఇప్పుడు ఫసల్ బీమాపై వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించడంతో తాము వ్యవసాయం అంటే కష్టం కాదని వ్యవసాయాన్ని ఇష్టంతో చేసుతున్నామని రైతులు తెలుపుతున్నారు.

# గత సర్కారు నిర్వాకంతోనే.. పంచాయతీలకు ఇక్కట్లు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
గత ప్రభుత్వ నిర్వాకంవల్లే గ్రామ పంచాయతీలకు ఇక్కట్లు ఎదురవుతున్నాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే హక్కు వారికి లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో కనీసం పాల్గొనకుండా రాజకీయాలు చేయడం హరీశ్‌రావు కు తగదన్నారు. 'పదే పదే అబద్ధాలు చెబితే ప్రజలు నమ్మరు. మీ ప్రభుత్వ హయాంలోనే సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న విషయం మర్చిపోయారా?' అని నిలదీశారు.



ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను బుధవారం మంత్రి సీతక్క ఓ ప్రకటనలో ఖండించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.10,170 కోట్లు కేటాయించి రూ.5,988కోట్లే విడుదల చేసిందన్నారు. పంచాయతీలకు 44శాతం నిధులివ్వకుండా గత ప్రభుత్వం సొంత అవసరాలకు వాడుకుందని ఆరోపించారు. నేషనల్ రూర్బన్ (రూరల్ అర్బన్) మిషన్‌కు 2019 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయేనాటికి రూ.1,200 కోట్లు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిందన్నారు. స్వచ్ఛ భారత్‌మిషన్ కింద చేయించిన పనులకు సంబంధించి ఆరేళ్లుగా రూ.940 కోట్లు, రూరల్ ఇంజనీరింగ్ విభాగానికి రూ.600కోట్ల బిల్లులు చెల్లించలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 నూతన పంచాయతీ చట్టం ద్వారా అడ్వర్‌టైజింగ్, మైనింగ్ వంటి పన్నులను పంచాయతీలకు రాకుండా చేసిందని, పంచాయతీలను ఆదుకోకపోగా ఆర్థికంగా మరింత దెబ్బతీశారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంచాయతీలకు నిధులు కేటాయించలేదన్నారు. కేసీఆర్ జన్మదినం కోసం ఫిబ్రవరిలో మొక్కలు నాటించారని విమర్శించారు. కాగా మూడు రోజుల్లోనే 25 లక్షల మొక్కలు నాటించామని, 29 వేల కిలోమీటర్ల రహదారులు, 18 వేల కిలోమీటర్లకుపైగా డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచామని, ఇది బీఆర్ఎస్ నేతలకు కనబడటంలేదని సీతక్క పేర్కొన్నారు.

# తెలంగాణకు పెట్టుబడులపై విషప్రచారం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనపై బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, క్రిశాంక్ చేసిన వ్యాఖ్యలను ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తిప్పి కొట్టారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... 'బాల్క సుమన్, క్రిశాంక్‌లు కేటీఆర్‌కు విరుద్ధంగా మాట్లాడుతున్నారు. కేటీఆర్‌కు సుమన్, క్రిశాంక్ మధ్య చెడినట్లుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన విజయవంతం కావాలని కేటీఆర్ కోరుకున్నారని తెలిపారు. ఓడిపోయిన నైరాశ్యంలో బీఆర్ఎస్ నేతలు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదని మండిపడ్డారు. తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారన్నారు. పెట్టుబడుల కోసమే సీఎం, మంత్రులు అమెరికా వెళ్లారన్నారు. ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన కుటుంబంపై కొందరు విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్లో రేవంత్ రెడ్డి రివ్యూ మీటింగ్ జరిగేటప్పుడు కాంగ్రెస్ ఇంచార్జ్‌గా తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించారని తెలిపారు. కొండల్ రెడ్డి ఆస్ట్రేలియా టూర్ అధికారిక పర్యటన కాదని స్పష్టం చేశారు. ఇంకో సోదరుడుకి అమెరికాలో స్వచ్ బయో కంపెనీ ఉందని... దానిద్వారా తెలంగాణలో పెట్టుబడులు పెడితే తప్పేంటి? దాని మీద ఎందుకు రాజకీయం చేస్తున్నారు అని నిలదీశారు. పది సంవత్సరాలలో కేసీఆర్ కుటుంబం మొత్తం తెలంగాణలో విస్తరించారన్నారు. రేవంత్ రెడ్డి ఎనిమిది నెలలలో కుటుంబాన్ని ఎక్కడ చూపించలేదని తెలిపారు. శ్రీరాముడి కల్యాణానికి భద్రాచలం ఆయన మనుమడు తలంబ్రాలు తీసుకెళ్లిండు. కుటుంబ పాలన అంటే కేసీఆర్ ది. రేవంత్ రెడ్డిది కాదు. కావాలనే బట్ట కాల్చి మీద ఏస్తున్నారు. ప్రాంతం వారు మోసం చేస్తే అక్కడే బొంద పెట్టాలి, ప్రాంతీయేతరులు మోసం చేస్తే బయట బొంద పెట్టాలని కాళోజీ నారాయణ రావు చెప్పారు. అందుకే పది ఏండ్లు తెలంగాణను మోసం చేసిన కేసీఆర్‌ను ప్రజలు బొంద పెట్టారు. మరొకసారి బద్నాం చేయాలని చూస్తే మెమేంటో చూపిస్తాం' అంటూ సంపత్ కుమార్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ తన సోదరులను తెలంగాణ మీదకు వదిలేశారని.. అతని సోదరులకు ఏ పదవులు లేకున్నా రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సాక్షాత్తూ అసెంబ్లీ కమిటీ హల్‌లో రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఏ హోదా లేకున్నా స్పీకర్ దగ్గర వికారాబాద్ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కొడంగల్‌లో తిరుపతి రెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కులను పంచుతుంటే తమ జెడ్పిటీస్ మహిపాల్ అడ్డుకున్నారని తెలిపారు. రేవంత్ మరో సోదరుడు కొండల్ రెడ్డికి ఏ హోదా ఉందని అధికారులతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారని ప్రశ్నించారు. రేవంత్ అమెరికా పర్యటనలో స్వచ్ బయోతో రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల ఒప్పందం కుదుర్చుకుందని... ఆ కంపెనీ రేవంత్ మరో సోదరుడు ఎనుముల జగదీశ్ రెడ్డిది అని తెలిపారు. పదిహేను రోజుల క్రితమే ఆ కంపెనీ ఏర్పాటయ్యిందని అన్నారు. ఇవే కాకుండా రేవంత్ సోదరుల ఆధ్వర్యంలో నాలుగు సంస్థలు ఏర్పాటు అయ్యాయన్నారు. ఈ సంస్థల ద్వారానే రేవంత్ బ్లాక్ మనీని వైట్‌గా మారుస్తున్నారని విమర్శలు గుప్పించారు. ప్రధాన కంపెనీలే కాకుండా రేవంత్ సోదరులు అనేక మైక్రో సంస్థల్లో డైరెక్టర్లుగా ఉన్నారన్నారు. రేవంత్ సోదరులు రియల్టర్లను బెదిరించి విచ్చల విడిగా అవినీతికి పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలు చేశారు.



# 3 గంటల్లో.. 688 కేసులు..

**హైదరాబాద్ సిటీ,నేటిధాత్రి:**
నగరంలో విచ్చలవిడిగా పెరుగుతున్న రాంగ్‌రూట్ డ్రైవింగ్‌ను పూర్తిగా కట్టడి చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న వాహనదారులపై బుధవారం ఉక్కుపాదం మోపారు. నగర అదనపు సీపీ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ డీసీపీ రాహుల్ హెగ్డే నేతృత్వంలో ట్రాఫిక్ పోలీసులు సిటీ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేవలం మూడు గంటల్లో 688 కేసులు నమోదు చేశారు.
వీటిలో 659 ద్విచక్ర, 21 త్రిచక్ర, 8 ఫోర్‌వీలర్ వాహనాలున్నాయి. వెంటనే సీజ్ చేసి, చలానాలు విధించి వసూలు చేసిన తర్వాత వదిలిపెట్టారు. రాంగ్‌రూట్‌లో వచ్చి పట్టుబడిన వాహనదారులకు అదనపు సీపీ, డీసీపీలు కౌన్సెలింగ్ నిర్వహించారు. కాగా, పోలీసుల గణాంకాల ప్రకారం 2023లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో రాంగ్ డ్రైవింగ్ వల్ల 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది గాయాలపాలయ్యారు. 2024లో ఇప్పటివరకు ఒకరు మృతిచెందగా.. 128 మందికి గాయాలయ్యాయి.

### రహదారి భద్రతకు పెద్దపీట : విశ్వప్రసాద్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ

నగరంలో రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడం పోలీసులకు పెనుసవాల్‌గా మారిందని ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ అన్నారు. ఇక నుంచి ట్రాఫిక్ ఉల్లంఘనలను ఉపేక్షించేది లేదని, పట్టుబడిన వాహనదారులకు రూ.1000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పదేపదే పోలీసులకు పట్టుబడితే వారిని కోర్టులో హాజరుపర్చుతామని, 6 నెలల వరకు జైలుశిక్ష పడే అవకాశముందని తెలిపారు
ఉల్లంఘనులతో డీసీపీ ప్రతిజ్ఞ
ఖైరతాబాద్: సైఫాబాద్, చిక్కడపల్లి, అబిడ్స్ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో రాంగ్‌రూట్‌లో వచ్చిన 60 మంది ద్విచక్ర వాహనదారులను పోలీసులు పట్టుకొని చలానా విధించారు. అనంతరం ట్రాఫిక్ డీసీపీ అశోక్‌కుమార్ ఇకనుంచి రాంగ్‌రూట్లో ప్రయాణించమని వారిచే ప్రతిజ్ఞ చేయించారు.

# ఉన్నమాట అంటే ఉలుకిపాటు ఎందుకు?

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్‌రావు




**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ హయాంలో గ్రామ పంచాయతీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ సైతం కష్టంగా మారిందని మేం చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడుతున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మేం పదేపదే అబద్ధం చెబుతున్నామని మంత్రి సీతక్క అంటున్నారని.. హరీశ్‌రావు మండిపడ్డారు.

### ఏది అబద్ధం ?

ప్రభుత్వం 9వ నెలలోకి అడుగుపెడుతున్నపటికీ గ్రామ పంచాయతీలకు 9 పైసలు కూడా చెల్లించలేదు అనేది అబద్ధమా? కేంద్రం నుండి ఉపాధి హామీ, హెల్త్ మిషన్ వంటి పథకాల కింద వచ్చిన రూ. 2100 కోట్ల నిధులను గ్రామాలకు ఇవ్వకుండా దారి మళ్ళించింది అబద్ధమా? 15 ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ. 500 కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా ఆపింది అబద్ధమా? మాజీ సర్పంచ్‌లు పెండింగ్ బిల్లుల కోసం ఛలో సచివాలయం పిలుపు నిస్తే వారిని పోలీస్ స్టేషన్‌లలో నిర్బంధించింది అబద్ధమా? గ్రామ పంచాయతీలలో పారిశు ద్ధ్యం అటకెక్కడం మేం చెప్పిన అబద్ధమా? గ్రామాల్లో పారిశుద్ధ్య లోపంతో డెంగీ, మలేరియా వంటి సీజనల్ రోగాలు ప్రబలడం అబద్ధమా? రెండు నెలలుగా పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించకపోవడం అబద్ధమా? 8 నెలలుగా జడ్పీటీసీలు, ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వకపోవడం అబద్ధమా? బీఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలకు నెలనెల రూ. 275 కోట్లు, సంవత్సరానికి రూ. 3,300 కోట్ల నిధులు విడుదల చేసింది నిజం కాదా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వాస్తవాలను అంగీక రించకుండా, సమస్యలు పరిష్కరించ కుండా ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సరికాదు. ఈ ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నది పచ్చి నిజం. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనమా..? శ్రీనివాస్ గౌడ్ వార్నింగ్



**ఢిల్లీ,నేటిధాత్రి:**
బీఆర్ఎస్‌పై కొంతమంది కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. కొంతమంది పార్టీ పని అయిపోయిందని దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా కొందరికి పాత బుద్ధి మారలేదని విమర్శించారు. ఇప్పుడు బీజేపీలో విలీనం అంటూ అత్యుత్సాహంతో కథనాలు రాస్తున్నారని ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీపై కుట్రలు జరిగాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం. భూమి ఉన్నంత వరకు తమ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో ఉంటే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రశ్నిస్తుంది.. ప్రజల పక్షాన కొట్లాడుతుందని ఉ ద్ఘాటించారు. గురువారం నాడు ఢిల్లీ వేదికగా శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రాక ముందు రాష్ట్ర పరిస్థితి, ఏర్పడ్డ తర్వాత పరిస్థితిని పోల్చి చూడాలని సూచించారు.వ్యవసాయం, విద్యుత్, ఆర్థిక స్థితిగతులు, తెలంగాణ అస్తిత్వం ఎలా ఉండేదో గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. తెలంగాణ పేరు ఉచ్చరించడానికి కూడా కొంతమంది భయపడేవారని అన్నారు. సచివాలయంలో భాష (యాస) మార్చుకుని మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ పేరు చెబితే గతంలో ఢిల్లీ ఏపీ భవన్‌లో గదులు కూడా ఇవ్వకపోయేవారని గుర్తుచేశారు. ఢిల్లీకి వస్తే పార్టీని విలీనం చేసినట్టా..? ఢిల్లీకి మేం రాకూడదా..? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో పోరాటం కోసం ఢిల్లీకి వచ్చామని వెల్లడించారు. కోడి గుడ్డుపై ఈకలు పీకినట్టు నోటికొచ్చింది ప్రసారం చేయడం తగదని అన్నారు. ఊహాజనితంగా కథనాలు రాయడం జర్నలిజానికి మంచిది కాదని వార్నింగ్ ఇచ్చారు
ఇలాంటి కథనాలు రాస్తున్నది, ప్రసారం చేస్తున్నది ఎవరో కూడా అందరికీ తెలుసునని అన్నారు. ఇద్దరు ఎంపీలతో బీజేపీ ప్రస్థానం మొదలైందని.. అలాగని ఆ పార్టీ అక్కడితో ఆగిపోయిందా? అని నిలదీశారు. ఇప్పుడు బీఆర్ఎస్ కూడా అంతే. కొందరు డబ్బులకు ఆశపడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని. అంతమాత్రాన బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయినట్టు కాదని తేల్చిచెప్పారు. ప్రజలు కూడా రైతు బంధు సహా చాలా పథకాలు ఎక్కువ ఇస్తామని చెబితేనే నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అన్నారు. ఏ పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండదని. కొన్నేళ్ల తర్వాత ప్రజలు మార్పు కోరుకుంటారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బలహీన పడలేదు. తాము బలంగానే ఉన్నామని అన్నారు.
ప్రజలు 39 సీట్లు ఇవ్వడం అంటే బలహీనమైనట్టు కాదని చెప్పారు. నిన్నగాక మొన్న మహబూబ్‌నగర్‌లో స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీని తాము గెలుచుకున్నామని గుర్తుచేశారు. ఒక జాతీయ పార్టీగా ఎదగాలని కోరుకోవడం తప్పేం కాదు కదా..? అని ప్రశ్నించారు. ఆ జాతీయ పార్టీ పక్క రాష్ట్రంలో ఏం చేసిందో ప్రజలు చూశారని అన్నారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానిగా మోదీయా.. రాహుల్ గాంధీయా అన్నదే చూశారని... అందుకే ప్రాంతీయ పార్టీలకు అవకాశం దక్కలేదని చెప్పారు. తాము అటో ఇటో ఉంటే బీఆర్ఎస్‌కు కూడా 10–15 సీట్లు వచ్చి ఉండేవని జోస్యం చెప్పారు. తాము ఈ రెండు కూటముల్లో లేకపోవడంతోనే ఫలితాలు ఇలా వచ్చాయని అన్నారు. ఎన్నికలప్పుడు లేని ఆలోచన ఇప్పుడు ఉండదని.. ఏ కూటమిలో చేరే ఆలోచన బీఆర్ఎస్ పార్టీకి లేదని తేల్చిచెప్పారు. ఇక విలీనం అన్న ప్రస్తావన అస్సలే లేదని... అది పూర్తిగా దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. ప్రజాగ్రహం ఎదురైతే బంగ్లాదేశ్‌లో ఏం జరిగిందో చూశాం. ఎక్కడైనా అలాగే జరుగుతుందని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.



# ఫలించిన బీఆర్ఎస్ పోరాటం

**సిద్దిపేట,నేటిధాత్రి:**
కాళేశ్వర జలాల విడుదలపై బీఆర్ఎస్ పోరాటం ఫలించిందని ప్రకటించుకుంది. మల్లన్నసాగర్‌లోకి సాగునీటిని ప్రభుత్వం విడుదల చేసింది. రంగనాయక సాగర్ నుంచి మల్లన్నసాగర్‌లోకి నీటిని ఎత్తిపోస్తున్నది. గోదావరి జలాలు సముద్రంపాలవుతున్నా రాజకీయ కక్షతో ప్రభుత్వం కాళేశ్వరం నుంచి నీటిని విడుదల చేయలేదని ఇప్పటికే ఆ పార్టీ ఆరోపించింది. దీంతో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ఉద్యమ బాటపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు హెచ్చరికలతో దిగివచ్చిన ప్రభుత్వం కాళేశ్వరం పరిధిలోని రిజర్వాయర్లకు నీటిని విడుదల చేస్తున్నదని తెలిపింది. వర్షాభా పరిస్థితులతో సిద్దిపేట జిల్లాలోని రిజర్వాయర్లు వట్టిపోతున్నాయని, కాళేశ్వర జాలాలతో వాటిని నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎమ్మె ల్యే హరీశ్‌రావు ఇటీవల నీటిపారుదలశాఖ మంత్రి ఉ త్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. దీంతో స్పందించిన ప్రభుత్వం అనంతగిరి రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసే పక్రియను ప్రారంభించింది. మంగళవారం రెండు మోటర్లను ఆన్‌చేయడంతో గోదావరి జలాలు రంగనాయకసాగర్‌లోకి పరుగులు పెట్టాయి. 3 టీఎంసీల సామర్థ్యంగల రంగనాయకసాగర్‌లోకి రెండు పంపుల ద్వారా 6600 క్యూసెక్కుల నీటిని ప్రాజెక్టులోకి ఎత్తిపోస్తున్నారు. తాజాగా రంగనాయక సాగర్ నుంచి మల్లన్నసాగర్‌లోకి నీటిని ఎత్తిపోస్తున్నారు. 50 టీఎంసీల సామర్థ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్న సాగర్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. ఇక కొండపోచమ్మ సాగర్‌కు గురువారం రాత్రికి గోదావరి జలాలు చేరనున్నాయి. శనివారం వరకు నీటిని ఎత్తిపోసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, అప్పటి వరకు నీటి లభ్యతను బట్టి గోదావరి జలాలు ఎత్తిపోయనున్నట్లు అధికారులు తెలిపారు. గోదావరి జలాలతో నింపుతుండటంతో ఆయకట్టు పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పోరాటంతోనే నీటి విడుదల జరిగిందని సంతోషం వ్యక్తంచేస్తున్నారు.



# స్థానికత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురండి

## హరీశ్‌రావుకు జీవో 33 బాధిత విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో 33 బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల తమ పిల్లలు వైద్య విద్య చదివే అవకాశాలు కొల్పోతున్నట్లు హైదరాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన పేరెంట్స్ ఆందోళన వ్యక్తంచేశారు. నాలుగేండ్ల నిబంధన వల్ల తెలంగాణలో పుట్టిన పిల్లలు తెలంగాణలో స్థానికేతరులు కావడం బాధగా ఉందని పోయారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల స్వరాష్ట్రంలో తెలంగాణ బిడ్డలు ఎంబీబీఎస్, బీడీఎస్ చదివే అవకాశం కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.
తెలంగాణ విద్యార్థులకు తీవ్ర నష్టం చేసే 33 జీవోపై పోరాటం చేస్తామని హరీశ్‌రావు వారికి హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా న్యాయ పోరాటానికి సైతం వెనకాడబోమని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందవద్దని, ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ అండగా ఉ ంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తెలంగాణ పిల్లలకు అడ్మిషన్ల కోసం స్థానికతను నిర్ధారించడానికి కొత్త విధానం రూపొందించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులతో ఒక హై లెవెల్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యార్థులకు అడ్మిషన్స్ విషయంలో అన్యాయం జరగకుండా చూడాలన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999